# వెలుతురు
తెలుగు దిన పత్రిక



ఏఐసీసీ బీసీ సలహా మండలి సమావేశాలకు బెంగుళూరు వెళ్లిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి లకు బెంగుళూరు ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం పలికిన కర్ణాటక కాంగ్రెస్ నేతలు
బెంగుళూరు వెలుతురు జూలై 15:

## నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?




- జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్
- బనకచర్లపై ఎపి ప్రభుత్వం పట్టు
- తెలంగాణ లేఖతో సమస్య జటిలం

**న్యూఢిల్లీ/హైదరాబాద్,జూలై15( వెలుతురు):** ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ..కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం



బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్యజలవివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి

## ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

- క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి
- ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు

**కాలిఫోర్నియా,జూలై15( వెలుతురు):** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన




## బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

- 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,జూలై15( వెలుతురు):** ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు

## శ్రీధర్ బాబుతో ఫ్రాన్స్ కాన్సూల్ జనరల్ భేటీ



## స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

- గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా

**హైదరాబాద్,జూలై15( వెలుతురు):** తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. ఇటీవలే కేబినేట్ ఆమోదించిన రిజర్వేషన్ బిల్లుకు ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణల




## నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

- ఫార్మసీ,లా కాలేజీల ఏర్పాటు చిరకాల కోరిక
- మహాత్మాగాంధీ వర్సిటీ ప్రతిష్టను పెంచాలి
- నల్లగొండ విద్యారంగ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,జూలై15( వెలుతురు):** నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది తన చిరకాల కోరిక అన్నారు.ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధి పై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష నిర్వహించారు. నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు





## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

- మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ నేతపై కాల్పులు
- కాల్పుల్లో చందునాయక్ అక్కడిక్కడే మృతి
- పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్,జూలై15( వెలుతురు):** హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం

## బీసీ జాబితా నుండి ముస్లింలను తీసేస్తారా? లేదా?

42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం

- అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుంది
- బీసీ జాబితా నుండి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తాం
- తెలంగాణలో కాంగ్రెస్ కుట్రలను ప్రజలకు వివరిస్తాం
- 12 శాతమున్న ముస్లిలంకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా?
- 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటి?
- బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమే
- అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్.....
- బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సూచన
- రాజకీయాలకు అతీతంగా బనకచర్ల విషయలో సీఎంకు అండగా ఉంటామని వెల్లడి



**సిరిసిల్ల వెలుతురు జూలై 15:** బీసీల రిజర్వేషన్ల అమలుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు పేరుతో తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. తక్షణమే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకే దక్కేలా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్న ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమన్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి కాంగ్రెస్ ప్రభుత్వం 12 శాతమున్న ముస్లింలకు మాత్రం వందకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమవడం దుర్మార్గమన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం రెండు రాష్ట్రాల సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ వాదనను బలంగా విన్పించాలని కోరారు. ఈరోజు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే... కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో

## కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

- యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం
- ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా




**న్యూఢిల్లీ,జూలై15( వెలుతురు):** యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట దక్కింది. యెమెన్ ప్రభుత్వం చివరిక్షణంలో ఉరిశిక్ష అమలును వాయిదా వేసింది. ప్రస్తుతం యెమెన్ ప్రభుత్వంతో కేంద్రం చర్చలు కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అన్ని

## ఢిల్లీ పర్యటనలో బిజీగా చంద్రబాబు

- హోంమంత్రి అమిత్ షాతో భేటీ
- రాష్ట్ర సమస్యలపై ఇరునేతల చర్చ
- అశోక్‌గజపతికి గవర్నర్ ఇవ్వడంపై కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ,జూలై15( వెలుతురు):** ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు మంగళవారం సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై ఇరువురు మధ్య చర్చ జరిగినట్టు-సమాచారం. పోలవరం, బనకచర్లపై ఏపీ వైఖరిని కేంద్ర హోం మంత్రికి చంద్రబాబు వివరించారు. ముందుగా మాజీ కేంద్ర మంత్రి టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజును గవర్నర్ గా నియమించడంపై హోం మంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై అమిత్ షాతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చంద్రబాబు సుమారు 40 నిమిషాలపాటు కొనసాగిన ఈ సమావేశంలో పలు అంశాలను కేంద్రమంత్రికి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై



## భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

- ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్



వెలుతురు

## ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

## బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ- పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

## శ్రీధర్ బాబుతో ఫ్రాన్స్ కాన్సూల్ జనరల్ భేటీ

**హైదరాబాద్,జూలై15( వెలుతురు):**

డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంగళవారం బెంగళూరులోని ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్, అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది స్టేట్ మార్క్ లామీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో తెలంగాణ - ఫ్రాన్స్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు సహా ఇరుపక్షాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, వివిధ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు. టీ-జీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు. పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు సమీపిస్తున్నందున.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, సీఎం ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ముసాయిదాగా పంపించింది. గవర్నర్ ఆమోదం పొందితే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికే-టె-డ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే.

## ఢిల్లీ పర్యటనలో బిజీగా చంద్రబాబు



ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో గాడిలో పెడుతున్నామని అమిత్‌షాకు చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును రూ.82వేల కోట్లతో ప్రతిపాదించినట్లు- తెలిపారు. గోదావరి మిగులు జలాలను వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందన్నారు. ఏపీ ఎదుర్కొంటు-న్న నష్టంపై ఆర్థిక సంఘానికి నివేదించినట్లు అమిత్‌షాకు సీఎం తెలిపారు. ఏపీలో వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించాల్సిన అవసరాన్ని సీఎం.. హోం మంత్రికి వివరించారు. రాష్ట్ర విభజన వల్ల ఏపీ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని నిధుల కేటాయింపులు చేసేలా చూడాలని 16వ ఆర్థిక సంఘానికి నివేదించామని అమిత్ షాకు సీఎం వివరించారు. అలాగే రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు నీటిని తరలించేందుకు కీలకమైన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టు అంశాన్ని కూడా ప్రస్తావించారు. పోలవరం నుంచి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్ వరకూ 200 టీ-ఎంసీల వరద నీటిని తరలించేలా ఈ లింక్ ప్రాజెక్టు ప్రతిపాదించినట్లు- సీఎం.. చెప్పారు. అనుసంధాన ప్రాజెక్టు పూర్తి అయితే కరవు పీడిత రాయలసీమ ప్రాంతానికి దక్కే ఫలితాలను సైతం అమిత్ షాకు వివరించారు సీఎం చంద్రబాబు. గోదావరి నదిలో ఎగువ, దిగువ రాష్ట్రాల నీటి అవసరాలు తీర్చిన తర్వాత కూడా 90 నుంచి 120 రోజుల మిగులు జలాలు ఉంటాయని ముఖ్యమంత్రి చెప్పారు. నదీ ప్రవాహ మార్గంలో చివరి రాష్ట్రంగా గోదావరి మిగులు జలాలను పూర్తిగా వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందని అమిత్ షా కు చెప్పారు.

# నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాలసీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. దిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు- రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు- ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు- తెలిసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, -ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించుకొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే దిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి-బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ ఉంటుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

# నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి పేర్కొన్నారు.

డా.బి.ఆర్.అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ- ,కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ,రిజిస్ట్రార్ ,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్ననుందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తు న్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ- కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.డిగ్రీ,జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు..హై స్కూల్స్ బలోపేతంపై చర్చించి,అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా,సాంకేతిక,ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన,మహాత్మగాంధీ యూనివర్సిటీ- వీసీ అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జాబితా నుండి ముస్లింలను తీసేస్తారా? లేదా?

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తున్నాం. 20 వేలకుపైగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నం.

బనకచర్ల ప్రాజెక్టు అంశంపై కేంద్ర ప్రభుత్వం రేపు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం కాబోతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ వాదనను బలంగా విన్పించాలని కోరుతున్నా. కేంద్రానికి అన్ని రాష్ట్రాలూ సమానమే. ఏ రాష్ట్రానికి అన్యాయం చేయదు. ఇప్పటికే కేంద్రం ఈ విషయాన్ని స్టంగా ప్రకటించాలి. బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగకుండా సమష్టిగా క్రుషి చేద్దాం. ఈ విషయంలో రాష్ట్ర వాదనను సీఎంల మీటింగ్ లో రేవంత్ రెడ్డి గట్టిగా విన్పించాలి. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. ప్రభుత్వం వాస్తవాలను కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తోంది. అవాస్తవాలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేస్తోంది. కొన్ని బీసీ సంఘాలు ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ బీసీలకు అన్యాయం చేస్తున్నాయి. వైఎస్ హయాంలో ముస్లింలను బీసీల్లో చేర్చి 4 శాతం రిజర్వేషన్లను అమలు చేసింది. ఆ టైంలోనే బీసీ సంఘాలు అడ్డుకుని ఉంటే బీసీలకు అన్యాయం జరిగేది కాదు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇస్తేనే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. ఇప్పుడు 10 శాతం ఇస్తామంటున్నారు. ఇది దారుణం.

వాస్తవానికి బీసీ జనాభా రాష్ట్రంలో 51 శాతం ఉంది. సమగ్ర కుటుంబ సర్వేలోనే ఈ విషయాన్ని తేల్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన పేరుతో బీసీల జనాభాను 46 శాతానికి తగ్గించారు. అంటే బీసీల సంఖ్యను 5 శాతం తగ్గించేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెబుతూ అందులో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు అమలు చేస్తున్నారు. తద్వారా బీసీలకు దక్కే రిజర్వేషన్లు 32 శాతమే. మోదీ ప్రభుత్వం ఇప్పటికే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అదనంగా ఇస్తున్న రిజర్వేషన్లు 5 శాతమే. దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. అట్లాగే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అందులో ముస్లింలు లబ్ది పొందుతున్నారు. రాష్ట్రంలో 12 శాతం మంది ముస్లింలు ఉంటే... కాంగ్రెస్ 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా ముస్లింలకు ఇకపై వందకు వంద శాతం రిజర్వేషన్లు పొందబోతున్నారు. బీసీలకు మాత్రం తీవ్రమైన అన్యాయం జరగబోతోంది. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం. అయినా ఆర్డినెన్స్ తీసుకువస్తామని చెప్పడం దుర్మార్గం. ముస్లింలకు వందకు వందశాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నప్పుడు బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీ వర్గాలకు ఎందుకు రిజర్వేషన్లు ఎందుకు కల్పించరు? తక్షణమే బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి ముస్లింలను తొలగించాలి. 42కు 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేస్తానంటే కేంద్రాన్ని ఒప్పించి ఆమోదం తెలిపే బాధ్యతను మేం తీసుకుంటాం. లేనిపక్షంలో ఊరుకునే ప్రసక్తే లేదు. బీసీ సంఘాల నాయకులారా... మీ దురాలోచనను, మీ రాజకీయాలను పక్కనపెట్టి బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడాలని కోరుతున్నా. గుండెపై చేయి వేసుకుని వాస్తవాలు మాట్లాడాలని కోరుతున్నా. కాంగ్రెస్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా.

## కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

రకాలుగా ఆమెను రక్షించేందుకు ప్రయత్నిస్తుంది. ఎట్టకేలకు ఆ ప్రయత్నాలు ఫలించడంతో బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడింది. ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. గతంలో నిర్ణయించిన ప్రకారం.. జులై 16న ఈ శిక్ష అమలుచేయాల్సి ఉండగా.. చివరి క్షణంలో స్థానిక అధికారులు దీన్ని నిలిపివేసినట్లు- సమాచారం. ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్నివిధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. నిమిష కుటుంబం.. బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేలా ప్రయత్నాలు చేశాం. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం సంప్రదింపులు జరిపాం. అవి ఫలించి మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరిపిన సంగతి తెలిసిందే. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లు సమాచారం. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది.ఉరికి కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్న క్రమంలో మోడీ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించి ఉరితీతు తాత్కాలికగా వాయిదా వేశారు. నిమిష కుటుంబం మాత్రం నిమిషను రక్షించుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఉన్న ఒకదారి అగమ్యగోచరంగా మారింది. హతుడి కుటుంబం అడిగినంత డబ్బు ఇవ్వగలిగితే.. చివరి నిమిషంలోనైనా నిమిషకు ఉరి తప్పే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితమే నిమిష ప్రియ కుటుంబం బ్లడ్ మనీ కింద 10 లక్షల డాలర్లు సిద్ధం చేసుకుంది. అయితే, నిమిష కుటుంబానికి, హతుడి కుటుంబానికి మధ్యవర్తిత్వం వహించిన లాయర్ దెబ్బ కొట్టాడు. పెద్ద మొత్తంలో ఫీజు డిమాండ్ చేశాడు. తన ఫీజు చెల్లించే వరకు బ్లడ్ మనీ చర్చలు జరపనని తేల్చి చెప్పాడు. దీంతో ఎప్పుడో పూర్తి కావాల్సిన బ్లడ్ మనీ వాయిదా పడింది. ప్రస్తుతం నిమిష ప్రియ కుటుంబం తరపున శామ్యుయెల్ జెరోమ్, షేక్ హబీబ్ హుమర్‌లు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు సమాచారం. 10 లక్షల డాలర్లు వెంటనే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని నిమిష కుటుంబం.. హతుడి కుటుంబానికి చెప్పిందని సమాచారం. అయితే, మృతుడి కుటుంబం మాత్రం బ్లడ్ మనీ విషయంలో ఇంకా ఎలాంటి సమాధానం చెప్పలేదని తెలుస్తోంది. ఉరికి గంటల ముందు హతుడి కుటుంబం బ్లడ్ మనీకి ఒప్పుకుంటుందా అన్నది ఓ పెద్ద ప్రశ్నగా మారింది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న చర్యలకారణంగా ఉరిని యెమెన్ పాలకులు వాయిదా వేశారు. దీంతో బ్లడ్ మనీ చర్చలకు మరోమారు అవకాశం ఏర్పడింది.

## భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

**ముంబై,జూలై15( వెలుతురు):**

టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను -టె-స్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్ఈడీ లైట్లు-, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, -టె-స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500-600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0-96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు-ంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు-చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆపై అక్కడి నుంచి దుండుగలు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపురిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు నాయక్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యను స్థానిక నేతలు ఖండించారు.




# ఇకపై ప్రతి ఏటా సైకిళ్ల పంపిణీ



- చిన్నప్పుడు కిరాయి తీసుకుని సైకిల్ తొక్కేవాణ్ణి
- పేద కుటుంబం నుండి ఈ స్థాయికి చేరుకున్నా
- త్వరలోనే ఎల్ కేజీ పిల్లలకు 'మోదీ కిట్స్' అందజేస్తా
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటన
- సిరిసిల్లలో సైకిళ్ల పండుగ షురూ....
- మోదీ గిఫ్ట్ పేరుతో టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేసిన బండి సంజయ్
- హాజరైన కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులు
- సైకిళ్లు తీసుకున్న విద్యార్థుల్లో పెల్లుబికిన సంతోషం
- విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించిన బండి సంజయ్

**సిరిసిల్ల వెలుతురు జూలై 15:**
తాను పేద కుటుంబం నుండి వచ్చానని, సొంతంగా సైకిల్ కూడా ఉండేది కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులంతా పేద కుటుంబాలకు చెందిన వారేనని, ఆ బాధ విద్యార్థులు పడకూడదనే ఉద్దేశంతోనే టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తానని ప్రకటించారు. దీంతోపాటు త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ 'మోదీ కిట్స్' పేరుతో బ్యాగు, వాటర్ బాటిల్, పెన్నులు, పెన్సిళ్లు, నోట్ బుక్స్ అందజేస్తానని తెలిపారు.







మంగళవారం రోజున సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిరిసిల్లతోపాటు తంగళ్లపల్లిలో టెన్త్ చదువుకునే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ బండి సంజయ్ కుమార్ తన చేతుల మీదుగా సైకిళ్లను అందజేశారు. ఆ సైకిళ్లను అందుకున్న విద్యార్థులు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. జై సంజయ్... జై జై బండి సంజయ్ అంటూ నినాదాలు చేశారు. విద్యార్థులంతా కలిసి సిరిసల్ల పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రసంగిస్తూ ఏమన్నారంటే....





ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గిఫ్ట్ ఈ సైకిల్. ముఖ్యంగా విద్యా, వైద్య రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని మోదీ నిత్యం చెబుతున్నారు. ఆ స్పూర్తితోనే సైకిళ్ల పంపిణీ చేపట్టిన. విద్యార్థులకు ఏ ఆస్తి ఉండదు. వారికి సైకిల్ మొట్ట మొదటి ఆస్తి. ఆ మొదటి ఆస్తిని విద్యార్థులకు సమకూర్చడం చాలా సంతోషం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే సైకిళ్ల పంపిణీ చేపట్టినం. ముఖ్యంగా టెన్త్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులుంటాయి. సరైన రవాణా సౌకర్యం లేకపోవడంవల్ల స్పెషల్ క్లాసులు మిస్సవుతున్నారు.

దీనిని ద్రుష్టిలో ఉంచుకునే ప్రభుత్వ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందజేస్తున్న. ఇవి బతుకమ్మ చీరల్లేక క్వాలిటీ లేనివి కావు. ఇవి బ్రాండెడ్ సైకిల్. గతంలో అధికారులకు ఎంతో మంచి చేయాలని భావించినా అప్పటి ప్రభుత్వం స్పందించకపోయేది. అధికారులు సహకరించకపోయేవాళ్లు. ఇప్పుడా ఆ పరిస్థితి లేదు. అధికారులు సహకరిస్తున్నారు. అందుకే సైకిళ్లను పంపిణీ చేస్తున్నం.



వచ్చే ఏడాది కూడా టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తా. ఎంపీగా ఉన్నంత కాలం సైకిళ్లను పంపిణీ చేస్తా. దీంతోపాటు ఎల్ కేజీ నుండి చదివే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ పేరుతో బ్యాగు, వాటర్ బాటిల్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను అందజేస్తా. ఇది ప్రభుత్వ స్కీం కాదు. నా దగ్గరకు వచ్చే సంస్థల సహకారంతో సీఎస్సార్ నిధులను సేకరించి సైకిళ్లను కొనుగోలు చేసినం. నేను చిన్నప్పుడు మీలాగే ఇబ్బందులు పడ్డా. సొంత సైకిల్ కూడా లేకుండే. మాది పేద కుటుంబమే. కానీ సైకిల్ తొక్కాలనే ఆశ ఉండేది. అప్పుడు గంటకు 15 పైసల చొప్పున కిరాయికి తీసుకుని సైకిల్ తొక్కేటోడిని. ఆ పైసలకే నానా ఇబ్బంది పడేవాడిని. ఆ ఇబ్బంది మీకు రాకూడదనే ఉద్దేశంతోనే సైకిల్ పంపిణీ చేస్తున్నం. అంబేద్కర్ ఎంత గొప్పవాడో మీకు తెలుసు. ఆయన అనేక ఇబ్బందులు పడ్డారు. తినడానికి తిండి లేకపోయినా, అంటరానివాడంటూ హేళన చేసినా వాటిని అధిగమిస్తూ ఉన్నత చదువులు చదువుకుంటూ గొప్ప రాజ్యాంగాన్ని అందించారు. ఇక్కడున్న కలెక్టర్ ఉత్తర ప్రదేశ్ నుండి వచ్చారు. బాగా చదువుకుని ఈ స్థాయికి వచ్చారు. కొన్ని విషయాల్లో కఠినంగా ఉంటారు. ప్రజలకు మంచి సేవ చేస్తున్నారు. మహారాష్ట్రలోని వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి జిల్లా ఎస్పీ మహేశ్. ఏ కోచింగ్ తీసుకోకుండా కష్టపడి చదువుకుని సివిల్స్ కు ఎంపికై ఐపీఎస్ కు ఎంపికయ్యరు. వీళ్లను విద్యార్థులంతా స్పూర్తిగా తీసుకోవాలి. పట్టుదల, ప్రణాళిక, క్రమశిక్షణ ఉంటేనే మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరు. పుస్తకాలు చదవేటప్పుడు తల దించుకుని చదవాలి. అమ్మనాన్నల కష్టాన్ని గుర్తు చేసుకోవాలి. ఉన్నత స్థాయికి చేరుకుని దేశానికి సేవ చేయాలి. నేను చిన్నప్పుడే ఆర్ఎస్ఎస్ శాఖకు వెళ్లేటోడిని. అప్పుడే దేశం కోసం, ధర్మం కోసం పనిచేయాలని నిర్ణయించుకున్న. అనుకున్నది సాధించిన. మీరు కూడా మీ లక్ష్య సాధన కోసం కష్టపడి చదువుకోవాలి.

నేతన్నల పుట్టిల్లు సిరిసిల్ల. సైకిళ్లపై బట్టలు తీసుకెళ్లి గతంలో అమ్మేవాళ్లు. వారంతా ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారు. ఆ కష్టాన్ని గుర్తు చేసుకుని బాగా చదువుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలున్న టీచర్లు మాత్రమే మీకు పాఠాలు బోధిస్తారు. కానీ ప్రైవేట్ స్కూళ్లలో అర్హతలు లేని వాళ్లే ఎక్కువ మంది టీచర్లుగా ఉంటూ చదువు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్యను బోధిస్తారనే విషయాన్ని గుర్తుంచుకోండి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వాళ్లే సివిల్స్ కు ఎంపికవుతున్నారనే విషయాన్ని గుర్తుంచుకోండి. ప్రైవేట్ పాఠశాలలు చాలా మేరకు ర్యాంకులు కొంటున్నాయనే విషయాన్ని గుర్తుంచుకోండి.

మోదీ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. యూపీఏ హయాంలో విద్యకు రూ.68 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తే... మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో ఏకంగా 1.28 లక్షల కోట్లను కేటాయించింది. గత 11 ఏళ్లలో రూ.8 లక్షల కోట్లకుపైగా నిధులు కేటాయించినం. నవోదయ, ఏకలవ్య, సైకిల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది.

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఏమన్నారంటే....

విద్యార్థులకు మొట్టమొదట ఇష్టమైనది సైకిల్. ఆ సైకిల్ ను విద్యార్థులకు ఇస్తున్న బండి సంజయ్ ను అభినందించకుండా ఉండలేం. టెన్త్ తరువాత ఏం చేయాలనే దానిపై అవగాహన కల్పించేందుకు ఎస్సార్ ట్రస్టు ద్వారా ప్రత్యేకంగా ముద్రించిన బుక్ లెట్ ను అందజేస్తా. విద్యార్థులకు చదువే ముఖ్యం. ఉన్నత చదువులు చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుంది. సైకిల్ అందుకున్న ప్రతి విద్యార్థి బాగా చదువుకుని మంచి ఉద్యోగం తెచ్చుకుని సమాజానికి సేవ చేయడమే బండి సంజయ్ కు ఇచ్చే పెద్ద గిఫ్ట్.

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఏమన్నారంటే...

సైకిళ్ల పంపిణీ చాలా మంచి కార్యక్రమం. విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. ఇప్పటికే జిల్లాలో 10 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ఈ సంఖ్య వచ్చేసారి మరింత ఎక్కువ పెరిగే అవకాశముంది.

### జిల్లా ఎస్పీ మహేశ్ ఏమన్నారంటే...

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వడం చాలా సంతోషం. ఎంతో ఉపయోగం. విద్యార్థులకు సైకిల్ ఎంత ముఖ్యమో, ప్రమాదాలకు గురికాకుండా సేఫ్టీగా సైకిల్ తొక్కడం కూడా అంతే ముఖ్యం.

# ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్

**- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, జూలై15( వెలుతురు):**
ఫ్యూచర్ సిటీ తెలంగాణ అభివృద్ధికి గేమ్ ఛేంజర్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మూసీ పునర్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఊహకు అందదని ఆయన అన్నారు. తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమావేశంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇది ప్రజల ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు ఎప్పుడైనా సీఎం రేవంత్ రెడ్డి, యావత్ కేబినెట్, ఉన్నతాధికారులను సంప్రదించవచ్చని అన్నారు. మా ప్రభుత్వ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, పెండింగ్ పవర్ బిల్లుల వన్ టైం సెటిల్మెంట్ గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రభుత్వం పరిశ్రమలు పౌర సమాజం అంతా కలిసి పని చేద్దాం.. హైదరాబాదులో సృష్టించే సంపదను రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్దామని, సంపద సృష్టించడం ఒక సాధన మాత్రమే మన ప్రజల గౌరవాన్ని పెంపొందించడం వారి ఆశయాలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమన్నారు భట్టి విక్రమార్క. తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కీ వందేళ్ల పైగా అనుభవం ఉందని, హైదరాబాద్ నగరం ఒక వర్తక నగరం నుంచి ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగే వరకు ప్రతి దశలోనూ ముందు నడిచిందన్నారు.

# కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

**- విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీ ఫ్ మురళీధరరావు అరెస్ట్**

**- ఎసిబి సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తింపు**



**హైదరాబాద్,జూలై15( వెలుతురు):**
ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును ఎసిబి అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్‌లో మురళీధరరావు నివాసంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆయనను ఎసిబి అధికారులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మురళీధర్ రావుకి సంబంధిం చిన కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్‌రావు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటా యింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు- ఎసిబికి ఫిర్యాదులు వచ్చాయి. వాటి ఆధారంగా ఎసిబి అధికారులు జరిపిన సోదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభిం చినట్లు సమాచారం. ఇలా ఉండగా మాజీ ఇఎన్సీ మురళీధర్ రావును ఇటీవల కాళేశ్వ రం కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మురళీధర్‌రావును అడిగిన ప్రశ్నలకు, తనకు తెలియదని, మర్చిపోయానంటూ సమాధానం చెప్పారు. ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఇఎన్సీ మురళీధర్ రావు పేరును చేర్చించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మురళీధర్‌రావు పదవీవిరమణ పొందగా, ఆ తర్వాత ఆయన పదవీకాలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పొడిగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన కొంతకాలం పాటు- పదవిలో ఉన్నారు. మేడిగడ్డ కుంగిపోయిన ఘటన పై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై ఎసిబి కూడా రంగంలోకి దిగి విచారణ జరిపింది. ఈ క్రమంలో కాళేశ్వ రం ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతిపైన దృష్టిసారించిన ఎసిబి ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా పని చేసిన నూనె శ్రీధర్‌లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ఇఎన్సీ మురళీ ధర్ రావు ఇంట్లో సోదాలు నిర్వహించిన ఎసిబి అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన ఉన్నారన్న అభియోగంపై ఆయన్ను తాజాగా అదుపులోకి తీసుకుంది. కాళేశ్వరం, మేడిగడ్డ అవినీతి, అవకతవకలపై ఇప్పటికే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అనేక మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. విజిలెన్స్ శాఖ విచారణ అనంతరం 17 మందిపై చర్యలకు సిఫార్సు చేయగా అందులో మాజీ ఇఎన్సీ మురళీధర్‌రావు కూడా ఉన్నారు.

# సంపాదకీయం..

# బిసి రిజర్వేషన్లు...స్థానిక ఎన్నికల సమరం

బిసి రిజర్వేసన్లు, స్థానిక ఎన్నికల చుట్టూ ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేంద్రీకృతం అయ్యింది. ఈ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ రెండాకులు ఎక్కువే చదివింది. రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని కులగణన చేపట్టిన, బిసి రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ ప్రతిపాదించింది. బిసిల ఉద్యమాన్ని నెత్తికెత్తుకునే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. ఎందుకంటే పదేళ్లు అధికారంలో ఉండగా ఏనాడు కనిపించని నిఆదం కాంగ్రెస్ రాగానే అందుకుంటే ఫలితం ఇవ్వలేదు. ఇది కేవలం రాజకీయ ఎత్తుగడగా ప్రజలకుకూడా అర్థం అయ్యింది. మొత్తంగా ఇప్పుడు బిసి రిజర్వేషన్ల పేటెంట్ కాంగ్రెస దక్కించుకుంది. దీనిని ప్రధాన ఎజెండగా చేసుకుని అడుగులు వేస్తోంది. విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతోంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు.

సెప్టెంబర్లోగా ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటు రిజర్వేషన్ల అమలు లో వేగం పెంచింది. ఇటీవలే కేబినేట్లో ఆర్డనెన్స్ తెచ్చేందుకు ఆమోదించింది. కొత్తగా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను వేగం చేసింది. అలాగే సన్నబియ్యం, రైతుభరోసా వంటి కార్యక్రమాలు చేసింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేయడంతో అందరి దృష్టి స్థానిక సంస్థలపై పడింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరన్నరపైగా కావడం, పరిషత్ల గడువు ముగిసి సంవత్సరం పూర్తవుతుండటంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండి, నిధులు రాక అభివృద్ధి కుంటుపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రిజర్వేషన్లు 50 శాతానికి లోబడి ఉండాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆలస్యమవుతూ వచ్చింది. అయితే తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తుండటం తో ఇప్పుడు అదే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించాలని భావిస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారవుతున్నట్లు తెలుస్తుండగా, రేపో.. మాపో ఆర్డినెన్స్ వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు ఇప్పటికే ఎన్నికలను పూర్తి చేయడానికి మూడు నెలల గడువు ఇవ్వగా.. ఆ లోపే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ప్రస్తుతానికి పంచాయతీలకంటే ముందు పరిషత్ ఎన్నికలే నిర్వహిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధం కాగా.. కావాల్సిన బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, ప్రింటింగ్ కూడా అధికారులు పూర్తిచేసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. మెజారిటీ స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్ల విషయంలో తన నిబద్ధతను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అధికార కాంగ్రెస్ ఇప్పటికే ఎదురుదాడి ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశామని అంటున్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళ్తే.. వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్ధండులైన న్యాయవాదులను నియమిస్తామని సిఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, పెట్టించిన వాళ్లని సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని బీసీ నేతలకు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపైన కాంగ్రెస్ ఎంపీలతోపాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన ఎజెండా కావాలని ఆకాంక్షించారు. అంటే మొత్తంగా మెజార్టీ ప్రజలను తమ బుట్టలో వేసుకోవడానికి కాంగ్రెస్ ఎత్తుగడలు వేసిందనే చెప్పాలి. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి సహా పార్టీ నేతలు విమర్శించారు. బీసీ బిల్లులను 9వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య ఈ రిజర్వేషన్లను సాధించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉండి ఉంటే.. 48 గంటల్లో తాను రిజర్వేషన్ల ను సాధించుకువచ్చేవారమని అంటున్నారు. రిజర్వేషన్ల అంశంపై మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ప్రశ్నించాలని, బీజేపీ నాయకులు తమ నిబద్ధతను చాటుకోవాలని సవాళ్లు విసురు తున్నారు. ఓ రకంగా బిజెపిని ఇరుకున పెట్టాలన్న ఎత్తుగడతో ఇదంతా చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని పంచాయతీరాజ్ చట్టం చేసిందని కూడా బిఆర్ఎస్ను టార్గెట్ చేస్తున్నారు. కవిత ఆనాడు ఎందుకు ఉద్యమించలేదని నిలదీస్తున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తామేనని అంటున్నారు. వంద ఏండ్ల బీసీల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమమని అభివర్ణించారు. ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని గుర్తు చేశారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాది లో పూర్తి పారదర్శకంగా, పక్కాగా కులగణన పూర్తి చేశామని ప్రకటించారు. ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నామని, అసెంబ్లీతోపాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకున్నామని వివరించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహించామని ప్రకటిచు కున్నారు. వ్యక్తులు స్వయంగా తమ వివరాల ను డిక్లేర్ చేశారని, కులగణన డేటాను 100 శాతం డిజిటలైజేషన్ చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎవరూ చాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటాను భద్రపరిచామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ కులగణన ఒక బెస్ట్ మోడల్ అని పేర్కొంటు న్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి వివిధ పథకాలతో పాటు, బిసి రిజర్వేషన్ల అమలుపైనే కాంగ్రెస్ ఎజెండా సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ దిశగా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్, బిజెపిలు దీనిని అధిగమించి ఎలా సాగుతారన్నది చూడాలి.

## పంచాయితీ ఎన్నికలపై బిఆర్ఎస్ నజర్

**- మాజీమంత్రి శ్రీనివాసగౌడ్ సమాలోచనలు**



**మహబూబ్నగర్,జూలై15( వెలుతురు):**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పంచాయితీ ఎన్నికలు బిఆర్ఎస్ నేతలకు సవాల్ కానున్నాయి. ముఖ్యంగా మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ తదితరులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బిసి కేడర్లో ఉత్సాహం నింపుతున్నారు. ప్రస్తుతం 1,686 పంచాయతీలు, 800 ఎంపీటీసీ, 77 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. గతంలో వనపర్తి జిల్లాలో 255 పంచాయతీలు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య 268కి చేరింది. ఏదుల నూతన మండలం ఏర్పాటు కావడంతో నాగర్కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని కొన్ని గ్రామాలను ఏదుల మండలంలో విలీనం చేశారు. అలాగే ఏదుల జడ్పీటీసీ స్థానం కూడా కొత్త మండల ఏర్పాటుతో పెరిగింది. జోగుళాంబ గద్వాల జిల్లాలో కూడా కొత్తగా ఎర్రవల్లి జడ్పీటీసీ స్థానం పెరిగింది. నారాయణపేట జిల్లాలో కొత్తపల్లి, గుండుమాల్ జడ్పీటీ-సీ స్థానాలు కొత్తగా అయ్యాయి. కొత్త మండలాలు, పంచాయతీలకు అనుగుణంగా ఓటర్ జాబితాను సిద్ధం చేశారు. కొన్ని కొత్తగా మునిసిపాలిటీలుగా ఏర్పడగా.. వాటి పరిధిలోకి కొన్ని పంచాయతీలను విలీనం చేయనున్నారు. వాటికి మునిసిపాలిటీలతో పాటే ఎన్నికలు జరగనున్నాయి. ఇవన్నీ లెక్కలు వేసుకుని బిఆర్ఎస్ నేతలు కదులుతున్నారు. ఈ ఎన్నికలను సవాల్గా తీసుకుని సాగనున్నారు. ఇష్టపికే గ్రామాల వారీగా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.

## స్త్రీజనోద్ధరణ పోరాట యోధురాలు

**- నేడు దుర్గాబాయి దేశ్ముఖ్ జయంతి**

**కాకినాడ,జూలై15( వెలుతురు):**



తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్ముఖ్. ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తులో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్ర్య సమరయోధు రాలిగా, సంఘ సంస్కర్తగా, కార్యకర్తగా, రచయిత్రిగా... తన కాలంలో మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు. 1909 వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యంనుండీ ప్రతిభాపాటవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు.అందరూ మనిషులుగానే పుడతారు.. కానీ కొందరు మాత్రమే మహామనుషులుగా నిలుస్తారు. నేటి సమాజంలో వేనూళు కున్న స్వార్థం.. నేను, నావాళ్లు.. అనే పదాలకు పూర్తి భిన్నంగా మేము మావాళ్లు అనే భావనతో సమాజంలో మార్పుకు.. సంఘహితం కోసం చేసిన కార్యక్రమాలకు తమ సొంత డబ్బులు, అస్తులు కూడా అమ్మి నేటికి ఆ కార్యక్రమాలతో మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోయిన వారే మహనీయులు. అలాంటి వారిలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఒకరు. ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయకోవిదు రాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా కీర్తి సాధించారు. దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు... బ్రిటిషు అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా ప్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.

# గ్రామాల్లో స్థానిక సంబరం

## ఎన్నికల కోసం కదులుతున్న పార్టీలు

**హైదరాబాద్,జూలై15( వెలుతురు):**

స్థానిక ఎన్నికల సమరంపై కాంగ్రెస్లో ఉత్సాహం నెలకొంది. బిసి రిజర్వేషన్లు తమను గట్టెక్కిస్తాయని చాలామంది భావిస్తున్నారు. గ్రామస్థాయిలో బిసి నేతలంతా ఇప్పుడు కాంగ్రెస్ జెండా పట్టుకుని ఊరేగుతున్నారు. గ్రామాల్లో ఇంకా బిఆర్ఎస్ పార్టీ కేడర్ బలంగా ఉండగా, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ఊపుతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేడర్ను బలోపేతం చేసుకోవడం వంటి పరిణామాలతో స్థానిక ఎన్నికల పోరాటం హోరాహోరీగా ఉండనుంది. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చామనే అంశంతో కాంగ్రెస్ ముందుకు వెళ్లనుంది. రిజర్వేషన్లతో పాటు రైతులకు రుణమాఫీ, రైతుభరోసా వంటి కార్యక్రమాలను కూడా కాంగ్రెస్ ఇప్పటికే ప్రచారం చేసుకుంటోంది. కేడర్ కూడా ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. గ్రామాల్లో ఇప్పటికే ఎవరు దేనికి పోటీ చేస్తున్నారో ఖరారు చేసేసుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలకు మాత్రం పోటీ విపరీతంగా పెరిగింది. అలాగే బీఆర్ఎస్ తమకున్న కేడర్, గతంలో చేసిన పనులు, ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందని అభిప్రాయపడుతోంది. ఇప్పటికే ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తరచూ పార్టీ సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్దేశర చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లు అమలయ్యే పక్షంలో తమ వ్యూహాలను మార్చుకునే అవకాశం ఉంది. ఇక గతంలో ఎన్నడూ లేనంతగా బీజేపీ కూడా స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టింది. ప్రత్యామ్నాయ పార్టీగా ఎదగడానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఉపకరిస్తాయని ఆ పార్టీ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓటు బ్యాంకును సద్వినియోగం చేసుకుని.. సరైన అభ్యర్థులను నిలిపితే ఫలితం ఉంటుందని నాయకులు అభిప్రాయపడుతున్నారు. అయితే పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తుపై కాకుండా నిర్వహిస్తారు. పరిషత్ ఎన్నికల్లో మాత్రం పార్టీ గుర్తులు ఉంటాయి. కాబట్టి కాంగ్రెస్ పార్టీ ముందుగా పరిషత్ ఎన్నికలను నిర్వహించి, ప్రభుత్వ పనితీరుకు గెలుపు అని చెప్పాలని భావిస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని భావిస్తుండగా.. గతంలో రిజర్వేషన్లు తక్కువగా ఉన్న సమయంలోనూ బీసీలు జనరల్ స్థానాల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్నారు. ఒకవేళ బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు ఇవ్వలేని పక్షంలో పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ గతంలో భావించింది. దానిపై కొంత విమర్శలు రావడంతో ఎలాగైనా చట్టబద్ధత కల్పించాలని భావిస్తోంది. ఈ విషయమై ఇప్పటికే కేబినెట్ తీర్మానం చేసింది. దాంతో ఆశావహులు పల్లెల్లో ముమ్మరంగా తిరుగుతున్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఇటీవలి కాలంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఎక్కువ సంఖ్యలో నిర్మించడం, సన్న బియ్యం పథకం వంటి అంశాలు తమకు కలిసి వస్తాయని ఆ పార్టీ భావిస్తోంది.




# స్థానిక ఎన్నికలకు అధికారులు సిద్ధం

**- ఖారరైన ఎంపిటిసి, జడ్పీటిసి స్థానాలు**

**- రిజర్వేషన్ల ప్రకటనతో రానున్న కదలిక**

**హైదరాబాద్,జూలై15( వెలుతురు):**

ఉమ్మడి జిల్లాలు కనుమరుగు కావడంతో కొత్తా జిల్లాల ఆధారంగా జడ్పి ఎన్నికలు జరుగనున్నాయి. పరిషత్ ఎన్నికలే ముందు వస్తాయని అంటున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఒక జిల్లా పరిషత్ స్థానం తగ్గిపోయింది. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలోని గ్రామాలు, మండలాలు సమీప మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం కావడంతో 'స్థానిక' ఎన్నికల పక్రియ నుంచి ఈ జిల్లా లేనట్లుగానే అయ్యింది. రాష్ట్రంలో 2019 ఎన్నికల నాటికి 32 జిల్లా పరిషత్లు ఉండగా.. తాజాగా 31 జెడ్.పీ.లకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2019లో రాష్ట్రవ్యాప్తంగా 539 ఎంపీపీలు, జెడ్పీటీసీలకు ఎన్నికలు జరిగినా.. ప్రస్తుతం వాటి సంఖ్య 566 స్థానాలకు చేరింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 33 స్థానాలు, అత్యల్పంగా ములుగు జిల్లాలో 10 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలున్నాయి. కాగా, ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చినా.. స్థానిక ఎన్నికల నిర్వహణకు రెడీగా ఉన్నట్లు పంచాయితీరాజ్ అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు- చేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల లెక్క తేలింది. అంతకు ముందు 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 5,773కు తగ్గింది. గతం కంటే 44 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 గ్రామ పంచాయతీలు జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కలవడంతో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లాల్లోని పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడంతో దీని ప్రభావం ఎంపీటీసీ స్థానాలపై పడింది. పంచాయతీ రాజ్శాఖ డీనోటిఫైడ్ చేసిన తర్వాత ఎంపీటీ-సీ స్థానాలు తగ్గినట్లు- అధికారులు పేర్కొన్నారు. కాగా, తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ రెండింటి పరిధిలో దాదాపు 18 గ్రామ పంచాయతీల వరకు ఉంటాయి. అవి పూర్తిస్థాయిలో మున్సిపాలిటీలలో కలిస్తే ఇప్పుడున్న ఎంపీటీసీల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటు-చేసుకోనున్నాయి. దీంతో రాష్ట్రంలో మళ్లీ ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గే చాన్స్ ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ 18 పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ డీలిమిటేషన్ కోసం షెడ్యూల్ జారీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పూర్తిస్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఖరారు కానున్నాయి. ఈ పంచాయతీలకు మున్సిపాలిటీలు నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేయాలి. పంచాయతీ రాజ్ శాఖ వీటిని డీనోటిఫైడ్ చేయాలి. అయితే, ఈ పక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఇకపోతే రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, వార్డుల లెక్క తేలింది. 2019లో 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా.. వాటి సంఖ్య 12,759కి తగ్గింది. అయితే, ఇటీ-వల నల్గొండ జిల్లాలోని హలియా మున్సిపాలిటీ పరిధిలోని ఒక పంచాయతీని డీనోటిఫైడ్ చేశారు. దీంతో పంచాయతీల సంఖ్యలో స్వల్ప మార్పులు జరిగాయి. సదరు గ్రామం పంచాయతీ రాజ్శాఖ పరిధిలోకి రానున్నది. పీఆర్ శాఖ ఈ పంచాయతీని నోటిఫై చేస్తే గ్రామ పంచాయతీల సంఖ్య 12,760కు చేరనున్నది. 2019లో గ్రామాల వార్డులు 1,13,136 ఉండగా.. పంచాయతీలు మున్సిపాలిటీ-లలో కలవడంతో వాటి సంఖ్య 1,12,500కు చేరింది.



## ఉన్నత విద్యా పరిధిలో గల ప్రతి ఉద్యోగానికి నోటిఫికేషన్ ఇవ్వాలి

- టీవీఎస్, టీజీవీపీ, బీఆర్ఎస్వీ



**హైదరాబాద్ వెలుతురు జూలై 15:**
తెలంగాణ రాష్ట్రంలోని 11-విశ్వవిద్యాలయాల్లో గల ఆచార్య ఉద్యోగాలకు తక్షణం నోటిఫికేషన్ విడుదల చేయాలని,అలాగే ఉన్నత విద్యా పరిధిలోగల ప్రభుత్వ,బీఎడ్,డైట్,పాలిటెక్నిక్ కళాశాలు,ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి తక్షణం నోటిఫికేషన్ విడుదల చేయాలని టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు-హరీష్ గౌడ్ టీజీవీపీ - వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్వీ- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ లు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.బాలకిష్ట రెడ్డి గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.యూనివర్సిటీలో డిగ్రీ చదువే విద్యార్థులకు నెలకు 3 వేలు,పీజీ విద్యార్థులకు 5 వేల స్కాలర్షిప్ ఇవ్వాలని,యూనివర్శిటీలో పీహెచ్డీ చేస్తున్న పరిశోధక విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఫెలోషిప్ ఏర్పాటు చేయాలని,రాష్ట్రంలోని ప్రతి యూనివర్సిటీకి వెయ్యి కోట్ల బ్లాక్ గ్రాంట్ విడుదల చేయాలని,ఎస్సీ,మైనారిటీ పరిశోధక విద్యార్థులు జాతీయ ఫెలోషిప్ల పొందాలంటే నెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అనే నిబంధనను తొలగించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి, యూజీసీకి లేఖరాయాలని విజ్ఞప్తి చేశారు.

## బీసీ రిజర్వేషన్లను ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిని సామాజిక బహిష్కరణ చేస్తాం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూలై 15:**
స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే వారిని సామాజిక బహిష్కరణ చేస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూసే వారికి మా బీసీ కులాల నుంచి ఎటువంటి సహాయ సహకారాలు అందకుండా ఊరువాడ దప్పు చాటింపు వేసి ఎవరైతే మా బీసీలకు వ్యతిరేకంగా ఉంటారో వారికి మా నాయి బ్రాహ్మణ సోదరులు కటింగ్ చేయరని మా రజక సోదరులు బట్టలు ఉతకడం గానీ ఇస్త్రీ చేయకుండా నిరాకరిస్తామని మిగతా బీసీ కులవృత్తి దారులు కూడా వారికి ఎలాంటి సహాయ సహకారాలు చేయకుండా చూస్తామన్నారు. మా నోటి కాడ ముద్దను ఏ వర్గమైనా ఏ పార్టీ అయినా అడ్డుకోవాలని చూస్తే వారికి పుట్టగతులు లేకుండా చేస్తామని లింగంగౌడ్ హెచ్చరించారు.

## బోనాల పండుగ సందర్భంగా అధికారులతో మరియు గుడి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూలై 15:**



మంగళవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ వార్డ్ ఆఫీసులో వచ్చే ఆదివారం బోనాలు పండుగ సందర్భంగా అధికారులు మరియు గుడి కమిటీలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను మరియు కమిటీ సభ్యులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఎంసి మారుతి దివాకర్, ఏం హెచ్ ఓ హేమలత, మరియు ఇతర అధికారులు ఉన్నారు.

## అభివృద్ధి పనులు పర్యవేక్షించిన మాజీ మేయర్ అమర్ సింగ్.

- త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచన.



**మేడిపల్లి వెలుతురు జూలై 15:**
పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మాజీ మేయర్ అమర్ సింగ్ అన్నారు.మంగళవారం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ ఎస్.వి కాలనీలో జరుగుతున్న డ్రైనేజి పనులను పరిశీలించారు.అనంతరం 5వ డివిజన్ లో చేపట్టిన ఎస్ ఎన్ డి పి పనులను అడిగి తెలుసుకున్నారు.26వ డివిజన్ లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ పదవులు ఉన్న లేకున్నా నగర ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం ప్రజల్లోనే ఉంటూ వారికి కావాల్సిన సౌకర్యాలను అడిగి తెలుసుకోవడం తన భాద్యత అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కె.సుభాష్ నాయక్,బొడిగె స్వాతి కృష్ణ గౌడ్,పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తవిటి ప్రశాంత్, బండారు రవీందర్,మహిళా నాయకురాలు దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలోనే పేదల సొంతింటి కల సాధ్యం

**- తోటకూర వజ్రేష్ యాదవ్**



**మేడిపల్లి వెలుతురు జూలై 15:**
ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు.మంగళవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రతి ఒక్క పేదవాడు సంతోషంగా ఉండేలా చేయాడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.నాడు గరీబి హటావో నినాదంతో పేదల అర్ధిక ప్రగతి కోసం ఇందిరా గాంధీ ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలే నేటికీ ఆదర్శంగా నిలిచాయని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు.నిబంధనల ప్రకారం ఇండ్లను త్వరగా నిర్మించుకుని బిల్లులు తీసుకోవాలని లబ్ధి దారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి,నాయకులు బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా,మాజీ కార్పోరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు జెన్న రాజు,కాలనీవాసులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## టిజిపిసిబి లో ఘనంగా ఆషాడ బోనాల జాతర





**హైదరాబాద్ వెలుతురు జూలై 15:**
తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టిజిపిసిబి)-సనత్నగర్ ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారి ఆలయాన్ని వివిధ రకాల పూలతో సుందరంగా ముస్తాబు చేసారు.బోనాల సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు బోనాలు సమర్పిస్తూ అమ్మవారిని దర్శించు కొని భక్తి శ్రద్ధలతో పూజలు చేసారు. మహిళలు అందముగా ముస్తాబు చేసిన బోనాలు ఎత్తు కొని నృత్యాలు చేస్తు ర్యాలిగా వెల్లి ప్రత్యేకంగా కొలువైన ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. టిజిపిసిబి ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఓ.యు.ఎస్.ఇ.ఎ.) అధ్యక్షుడు సి.మధు గౌడ్ జనరల్ సెక్రటరీ ఆర్.నవీన్ గౌడ్, వివేకానంద మూర్తి, రాజారమేష్, వెంకట్ రావు, స్వామి, బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో అధికారులు సిబ్బంధి పెద్ద ఎత్తున పాల్గోని అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పూజ అనంతరం ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## యువనేత గాదె శివ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా బండి రమేష్ జన్మదిన వేడుకలు...



**కూకట్ పల్లి జూలై 15 వెలుతురు:**
టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. యువనేత గాదె శివ చౌదరి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీలో జిహెచ్ఎంసి కార్మికులకు, పేదవారికి, చీరల పంపిణీ చేశారు. అనంతరం వివేకానంద నగర్ కాలనీలోని రాజేశ్వరి అనాధా శ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ బండి రమేష్ కూకట్ పల్లి నియోజకవర్గానికి రావటం మనందరి అదృష్టమన్నారు. మన అందరి కోసం ప్రతినిత్యం 16 గంటలు పని చేస్తున్నారన్నారు. సిగాచి పరిశ్రమలో 52 మంది, కల్తీ కల్లుతో 9 మంది మరణించడంతో పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉన్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ కూడా వారి అభిమానులు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పుట్టినరోజు కార్యక్రమాలు, సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా శివ చౌదరి పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , టీపీసీసీ సెక్రటరీ గాలి బాలాజీ , అవనిగడ్డ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నితీష్ గౌడ్, జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ జ్యోతి, బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ సంధ్య, వైస్ ప్రెసిడెంట్ కల్పన, బండి సుధా, హరి ప్రసాద్ నాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్ , నాయకులు , మహిళా కాంగ్రెస్ నాయకురాలు, బ్లాక్ మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సొంత నిధులతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు.



**మేడిపల్లి వెలుతురు జూలై 15:**



పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ వెస్ట్ క్రాంతి కాలనీ పోచమ్మ దేవాలయ కమ్యూనిటీ హాల్ లో 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసి న వాటర్ ట్యాంక్ ని మంగళవారం కాలనీవాసులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షా కార్యదర్శులు భక్తిశ్వర్, కళ్యాణ్, క్రిష్ణయ్య, నర్సింహులు, శివరాజు, మల్లారెడ్డి, విజయ్ నాయక్, తిరుమలేష్, శ్రీనివాస్, యాదగిరి,క్రిష్ణ స్వామి, పాండు, శ్రీనివాస్, క్రాంతి కాలనీ ప్రతినిధులు.మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణంలో పాల్గొన్న నాయకులు ఏకాంత్ గౌడ్, విద్య కల్పన గౌడ్



**కూకట్ పల్లి జూలై 14 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గంలోని మెట్రో కాష్, అండ్ క్యారి మాల్ సమీపంలోని శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం ప్రతి సంవత్సరం లాగానే ఈ ఆషాడమాసంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు ఏకాంత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు విద్య కల్పన ఏకాంత్ గౌడ్ లు మంగళవారం రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు బాబు, నాగేష్ గౌడ్, సాయి, కమిటీ సభ్యులు, యూవజన కాంగ్రెస్ సభ్యులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్‌పై పోలీసు కేసు

**విజయవాడ,జూలై15( వెలుతురు):**
వైకాపా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్టీఆర్‌ జిల్లా కంచికచర్లలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా గెలిచిన వెంటనే ప్రతి ఒక్కరి లెక్కలు తేలుస్తామని.. కూటమి నాయకులు, అధికారులను తమ కార్యకర్తల ఇంటి వద్దకే తీసుకెళ్లి రప్పా.. రప్పా చేస్తానని అరుణ్‌కుమార్‌ తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కంచికచర్ల తెదేపా నేత సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్సీపై కేసు నమోదైంది.

# నృత్య గురువులందరినీ గుర్తించాలి

**- సమాన అవకాశాలు జీవనోపాధి కల్పించాలి**

**- సమాలోచన సభ లో గురువుల ఆవేదన**



**హైదరాబాద్ వెలుతురు జూలై 15:**
రవీంద్రభారతిలో కొంతమందికి, తాము మెచ్చిన వారికే అవకాశాలు ఇస్తే.. నూతన గురువులకు అవకాశాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టి పి ఎస్ కే) కోవిద ఆర్ట్స్ %డ% కల్చరల్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన నృత్య గురువుల సమస్యలపై సమాలోచనసభ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఉదయం 11 గంటలకు జరిగింది. ఈ సమావేశానికి కవి విశ్లేషకులు పిఎన్ మూర్తి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య





అతిథిగా విచ్చేసిన కళాబంధువు కోవిద ఆర్ట్స్ & కల్చరల్ అకాడమీ అధ్యక్షురాలు డా: పి .అనూహ్య రెడ్డి మాట్లాడుతూ ..సరస్వతి కి కనురెప్ప, సాహిత్యానికి తెప్ప తెలుగుకు ఎంతో గొప్ప అంతటి నృత్య గురువులకు భారతదేశం లో విశేషమైన స్థానం ఉంది. అటువంటి గురువులకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం సంక్షేమం లేదని అన్నారు. నృత్య గురువుల నుంచి కూడా తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ సలహా కమిటీ సభ్యులుగా చేర్చాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ సంగీత నృత్య అకాడమీ ఎర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. తెలంగాణలో సాంస్కృతిక సచివాలయం కల్చరల్ సెక్రటేరియట్ ఏర్పాటు చేయాలని తెలంగాణలో ప్రతి జిల్లాలో ఆడిటోరియల్ పునరుద్ధరించాలని ప్రతి బడిలో ఒక నృత్య టీచర్ ఉండాలని కళాకారులకు కల్చరల్ కోట ఇవ్వాలని డిమాండ్ చేశారు. నృత్య గురువులకు నిరంతర శిక్షణా శిబిరాలు వర్క్ షాపులు ప్రభుత్వం చేయించాలని నృత్య గురువులందరూ కోరారు. అనేక మంది పిల్లలకు ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి చేర్చే బాధ్యతలు స్వీకరించి శాస్త్రీయ,అభ్యుదయ భావ బీజాలు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారని, ఉత్తమ పౌరులుగా తయారు చేస్తూ.. నృత్యానికి గురువులుగా నృత్య శిక్షణ ప్రాణంగా తమ నాట్య ప్రతిభా సౌజన్యంతో బాలబాలికల ప్రతిభా పాటవాలను వివిధ వేదికలపై ప్రదర్శిస్తూ నచ్చిన దారిలో వచ్చిన అవార్డు లెన్నో స్వీకరిస్తూ.. కళా సాధనలోనే అనందం పొందుతున్న నృత్య గురువుల కు కనీసం ప్రభుత్వం నుండి కనీస గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కోవిద వి ఆర్ట్స్ కల్చరల్ %డ% అకాడమీ సలహాదారులు పి ఎన్ మూర్తి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నృత్య గురువులు ఎంతో మంది ఉన్నారని, వాళ్ళ కళ్ళల్లో కనిపించని కన్నీళు న్నాయి, శాస్త్రీయ సంగీత నృత్య కళా గురువులు కలిసి హక్కులు సాధించేందుకు సకల కళల శోభాయాత్ర నిర్వహించాలని కళాకారులం దరికి ఆర్థిక ప్రోత్సాహకం అత్యంత అవసరం ఐక్యంగా కదిలి ప్రభుత్వాలను అడుగటానికి ఇదే అనుకులమైన సమయం అని అన్నారు. చిన్న జీయర్ స్వామి ఆస్థాన నాట్యాచార్యులు ఘంటసాల పవన్ కుమార మాట్లాడుతూ దేవాలయాలలో పర్యాటకశాఖలు సాంస్కృతిక కళాక్షేత్రాలు అన్నిట్లో నృత్య గురువులకు అవకాశాలు కల్పించాలని. నృత్య గురువులకు ఆర్థిక గౌరవము ఉపాధి అవకాశాలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నృత్య గురువులు రమణి సిద్ధి ఇందిరా పరాశరం , తెలుగు వెలుగు శ్రీరామ్ దత్తి,సీనియర్ జర్నలిస్టు సుమన్ సామాజికవేత్త సురేష్ గౌడ్ ఏ.అనుదీప్తి ,హిందుమతి, రాధిక శ్రీనివాస్, జి.లావణ్య,కే రామలక్ష్మి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు కోవిద ఆర్ట్ అండ్ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు అయిన అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితి అంబాసిడర్ గా ప్రపంచ మానవ హక్కుల కమిషన్ మెంబర్గా వాటితో పాటు అనేక అవార్డులు అందుకున్న కళాబంధువు డాక్టర్ అనుహ్యారెడ్డి గారిని చినుకు కోరు గ్రూపు సభ్యులు ఘన సత్కారాన్ని చేశారు. ప్రత్యేకంగా నృత్య గురువుల సమస్యలపై ముఖ్యమంత్రికి భాషా సాంస్కృతిక శాఖ మంత్రి కి వినతి పత్రాలు ఇవ్వాలని తీర్మానించమైనది.

# నిక్కచ్చికత కు, నైతిక విలువలకు టియూడబ్ల్యూజె పని చేస్తుంది

## టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాటి మధుగౌడ్

**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూన్ 15:**

నిక్కచ్చికతకు, నైతిక విలువలకు టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) సంఘం పనిచేస్తుందని టి యు డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ అన్నారు.అచ్చంపేట నియోజకవర్గంలోని ఉమామహేశ్వర పుణ్యక్షేత్రమైన ఆలయ ప్రాంగణంలో నాగర్ కర్నూల్ జిల్లా నూతన కమిటీ మొదటి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పి విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు.






సమావేశ కార్యదర్శి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, జర్నలిస్టుల ప్రయోజనాలను కాపాడే విషయంలో రాజీలేని పోరాటం చేస్తుందని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకబోదని అన్నారు. నైతిక విలువలతో కూడిన జర్నలిజం కావాలనుకునేవారు అది రాజకీయ పార్టీలకైనా,ఇతరులకైనా ఐజేయు అవసరం ఉంటుంది తప్పా,ఏ రాజకీయ పార్టీ కొమ్ముకాసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటు అయిన జిల్లా కమిటీ నియోజకవర్గాలవారీగా జర్నలిస్టులకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి సమస్యల పరిష్కారానికి ప్రతి సభ్యుడు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ యూనియన్ పటిష్టత విషయంలో, సమస్యల పరిష్కార విషయంలో జర్నలిస్టులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. జిల్లా మాజీ అధ్యక్షులు గోలి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ పటిష్టత ఒక అధ్యక్ష కార్యదర్శులదే కాదని ప్రతి ఒక్కరి సహాయ సహకారం అవసరమని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కొత్త కార్యవర్గం యూనియన్ భవనం కోసం కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు.

ఈ సమావేశంలో మొత్తం పది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో నాగర్ కర్నూల్ జిల్లా లోని ఉమామహేశ్వర క్షేత్రం తో పాటు అన్ని ప్రధాన ఆలయాల్లో ఉమ్మడి జిల్లా లో ఉన్న గుర్తింపు కలిగిన జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత ప్రత్యేక దర్శనం కల్పించాలని ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు లకు వినతి పత్రం అందజేశారు. నల్లమల్ల ఫారెస్ట్ లో గల అన్ని చెక్ పోస్టులలో ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టులకు టోల్ టాక్స్ ను మినహాయించాలని జిల్లా అటవీశాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్ణయ్య,జిల్లా నాయకులు ,కార్యవర్గ సభ్యులు, మూడు నియోజకవర్గాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# మాజీ ఉపసర్పంచ్ రవ్వ అనసూయ మృతి



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 15**

మండలంలోని వెల్లంకి గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ రవ్వ అనసూయ ఆకస్మికంగా మరణించగా వారి భౌతికకాయాన్ని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

# అంతటి వేమన్నా గౌడు మృతి

**- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 15**

మండలంలోని బోగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అంతటి రమేష్ గౌడ్ సోదరుడు అంతటి వేమన్న గౌడ్ ఆకస్మికంగా మరణించగా వారి భౌతికకాయాన్ని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

# వట్టురు గ్రామంలో వెలగని విద్యుత్ దీపాలు... చీకట్లో గ్రామం.



**మెదక్ వెలుతురు న్యూస్ జూలై 15 :**

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వట్టూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాలకు ఉన్న విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ చీకట్లో దీపాలు వెలగకపోవడంతో గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉందని, చోరీలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఎంపీడీవో మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేయాలని మీడియా ద్వారా డిమాండ్ చేశారు.

# ఇందిరా పార్క్ వద్ద బీసీల ధర్నా

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 15**

రాష్ట్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ల విషయంలో 42 శాతం ఆర్డినెన్స్ తీసుకొచ్చి మరోసారి బీసీలను మోసం చేయనీకి కుట్ర చేస్తుందని 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో ఆమోదింపజేసుకొని షెడ్యూల్ 9 చేర్చడం ద్వారా మాత్రమే శాశ్వత పరిష్కార మార్గం అని అలా అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు కావడం జరుగుతుంది లేనియెడల ఆర్డినెన్స్ వల్ల వచ్చే రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు వెళ్తే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో హైకోర్టుకు వెళ్తే ఆర్డినెన్స్ ద్వారా తీసుకొచ్చిన 42 రిజర్వేషన్ను కొట్టివేయడం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పార్లమెంట్లో బిల్లు ఆమోదింప చేయాలని నిరసిస్తూ ఈరోజు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీసీల మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట నాయకులు మద్దతు తెలపుతూ హాజరైన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం,మాజీ మార్కెట్



కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్,జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం,మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం,టీఆర్ఎస్వీ నాయకులు బోయపల్లి నాగరాజు,టిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఆవుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పం రామేశ్వరం ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 15**

మండలం సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం రామేశ్వరం ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి, తీసుకుంటున్న వారిని ప్రమర్శించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి.

# తూప్రాన్,చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వనమహోత్సవం




**మెదక్ తూప్రాన్ జులై,15 వెలుతురు న్యూస్ :**

తూప్రాన్,చేగుంట లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో నాగులపల్లి శివారులోని బ్రహ్మంగారి మఠం దేవాలయం ఆవరణలో మొక్కలు నాటి వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ ఎస్.వెంకయ్య, తూప్రాన్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ శ్రీ, లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ 320 డి డిస్ట్రిక్ట్ వెటర్నరీ సెక్రటరీ లయన్ డాక్టర్ లింగమూర్తి, జోన్ చైర్మన్ లయన్ సుఖేందర్, తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, చేగుంట లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ శంభుని శ్రీనివాస్, సెక్రటరీ లయన్ నాగరాజ్, లయన్ నరసింహ రెడ్డి, తూప్రాన్ ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ యాజమాని సైనతు హుసేన్, ఎల్.ఎస్.ఎ రమేష్, పశువైద్య సిబ్బంది చిరంజీవి, రామస్వామి, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో తూప్రాన్ రెవెన్యూ శాఖ రికార్డ్ అసిస్టెంట్ మృతి

**మెదక్ తూప్రాన్, జులై,15 వెలుతురు న్యూస్ :-**



తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్ విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన అతని స్వగ్రామం చేగుంట మండలం ఇబ్రహీంపట్నం లో చోటుచేసుకుంది. రెవెన్యూ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన మరిపల్లి శ్రీనివాస్ తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్గా పనిచేస్తున్నారు. కాగా గత వారం రోజుల క్రితం తూప్రాన్ రెవెన్యూ కార్యాలయంలో అదనపు బాధ్యతలు తీసుకొని విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్ద బోరు మోటర్ రిపేర్ చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయం తెల్సుకున్న తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, తూప్రాన్ తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు ఆర్. నాగరాజు, నర్సింలు సిబ్బంది కుమార్, ముత్యాలు కలిసి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలోని పోస్ట్ మార్టం వద్దకు చేరుకొని రోదిస్తున్న మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రభుత్వం తరపున కలెక్టర్ కు సమాచారం అందించి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. అనంతరం మృతుని స్వగ్రామమైన ఇబ్రహీంపట్నం చేరుకొని మృతిని కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతుడు శ్రీనివాస్ పై పుష్ప గుచ్చం ఉంచి నివాళులు అర్పించారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసిన నూతన గురుద్వారా కమిటీ మెంబర్స్



**కరీంనగర్ వెలుతురు జూలై 15:**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను మంగళవారం రోజున కరీంనగర్ గురుద్వారా నూతన కమిటీ మెంబర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ గురుద్వార నూతన అధ్యక్షులుగా నియమితులైన సర్దార్ హర్మిందర్ సింగ్ , జనరల్ సెక్రెటరీ సర్దార్ యస్పాల్ సింగ్ లకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. గురుద్వారా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సిక్కు కమ్యూనిటీ , గురుద్వారా సమస్యలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు . సాధ్యమైనంతవరకు సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బల్బీర్ సింగ్, నాయకులు సర్దార్ రవీందర్ పాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి స్టూడెంట్ కు సన్మానం



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 15 :**

నారాయణఖేడ్ పట్టణంలో లోనే మొట్టమొదటిగా ఐఐటి బాసరలో ర్యాంకు సంపాదించిన ప్రైవేట్ స్కూల్ విద్యార్థిని చామకురా శ్రీనిధిని మంగళవారం వివేకానంద పాఠశాల యమాన్యం స్వప్న సతీష్ శెట్కార్ మరియు ప్రధానోపాధ్యాయులు సతీష్ కులకర్ణి,ఉపాధ్యాయులు మల్లన్న దేవేందర్ ప్రకాష్,నరేష్ లు శాలువా మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో వివేకానంద పాఠశాల విద్యార్థులకు అన్నింటా ముందు ఉంటారని నిరూపించడానికి ఇది మంచి ఉదాహరణ అని పేర్కొన్నారు.

# గుండెపోటుతో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

**జహీరాబాద్ వెలుతురు జూలై 15:**



సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం మండలం చిలపల్లి గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శివన్న గుండెపోటుతో మృతి చెందగా, ఝరాసంఘం ఎంపీడీవో కార్యాలయం ఎదుట వ్యవసాయ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ను నిర్వహించి, ఎంపీడీఓ కు వినతిపత్రం పత్రం సమర్పించారు. ఝరాసంగం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో మృతి చెందిన శివన్న కుటుంబాన్ని ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లకు బకాయి పడిన వేతన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా సెక్రటరీ రాంచందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు లు మాట్లాడుతూ మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం, పని ఒత్తిడితోనే శివన్న మృతి చెందాడని ఆరోపించారు. ముఖ్యంగా వాళ్లకు వచ్చే జీతం కేవలం 10 వేల రూపాయలు మాత్రమేనని,అది కూడ నెల నెల ఇవ్వకుండా మూడు నెలలకు ఒక సారి ఇవ్వడంతో వాళ్ళు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, సంబదిత అధికారులు వెంటనే స్పందించి శివన్న కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతం వెంటనే విడుదల చేయాలని, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శివన్న లాంటి మరణాలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# తూప్రాన్, చేగుంట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్ క్యాంప్

**తూప్రాన్, జులై, 15 వెలుతురు న్యూస్ :**

మెదక్ జిల్లా, తూప్రాన్ లోని సుష్మా హాస్పిటల్ ఆవరణలో లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ నేతృత్వంలో చేగుంట, తూప్రాన్ లయన్స్ క్లబ్ ట్వినింగ్ చేసి ఉచితంగా షుగర్, బీపీ డయాబెటిస్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డయాబెటిస్ స్క్రీనింగ్ చేసి రోగులకు ఉచితంగా మందులు, పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం చేగుంట, తూప్రాన్ లయన్స్ క్లబ్స్ ట్రైనింగ్ తో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 డి, డిస్ట్రిక్ట్ వెటర్నరీ సెక్రటరీ లయన్ లింగమూర్తి,




తూప్రాన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సి ఆర్, చేగుంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ శంభుని శ్రీనివాస్, సెక్రటరీ లయన్ నాగరాజ్, జోన్ చైర్మన్ లయన్ సుఖేందర్, లయన్ నరసింహా రెడ్డి, ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ యజమాని సైనత్ హుస్సేన్, పశువైద్య సిబ్బంది ఎల్.ఎస్.ఏ రమేష్, శ్రీనివాస్, చిరంజీవి, రామస్వామి తోపాటు పేషెంట్లు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్ వద్ద బిసి ల మహాధర్నా పాల్గొన్న జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు జూలై 15:**
బిసి ఐక్య కుల సంఘాల ఐక్య వేదిక ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని ఇందిర పార్క్ ధర్నా చౌక్ లో నిర్వహించిన 'చలో హైదరాబాద్ ' బిసి ల మహాధర్నా కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, మానకొండూరు మాజీ శాసనసభ్యులు రసమయి బాల కిషన్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**- డివైఎఫ్ఐ జహీరాబాద్ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్ పిలుపు...**



**జహీరాబాద్ వెలుతురు జూలై 15:**
డివైఎఫ్ఐ కేంద్ర కార్యనిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో జులైన న్యూఢిల్లీలో నిర్వహించబడనున్న అఖిల భారత నిరుద్యోగ సదస్సు ను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జహీరాబాద్ కార్యదర్శి శ్రీకాంత్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణములోని శ్రామిక్ భవన్ లో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం యువతను మోసం చేస్తోందని ఆరోపించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల మాటను నిలబెట్టుకోలేకపోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరిస్తూ, కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ విధానాలతో యువతకు శాశ్వత ఉద్యోగ అవకాశాలను తాకట్టు వేస్తోందని, ఇది తీవ్ర అన్యాయమని ఈ నేపథ్యంలో యువత పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నిరుద్యోగ సదస్సు ద్వారా శాశ్వత ఉద్యోగాలు, సామాజిక భద్రత, గౌరవభరిత జీవితం డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ సదస్సు దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్యను ప్రజల ముందుకు తీసుకెళ్లే గొప్ప వేదికగా నిలవనుందన్నారు. అందుచేత సంఘటిత యువత ప్రతినిధులుగా సంగారెడ్డి జిల్లా నుంచి పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జహీరాబాద్ నాయకులు సురేష్, వినోద్, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి

**- 23న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల పిలుపు**

**హైదరాబాద్,జూలై15( వెలుతురు):**
రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు– వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన పోస్టర్ ను హిమాయత్ నగర్ లోని ఎఐఎస్ఎఫ్ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి అనిల్, జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఎఐడిఎస్‌ఓ నేత నితీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ ,కిరణ్ పిడిఎస్‌యు నాయకులు హరీశ్ నవీన్,శ్రీను,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రైవేటు–,కార్పొరేటు– విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని, విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, ఖాళీగా ఉన్న టీ–చర్, ఎంఈఓ,డిఈఓ పోస్టులను భర్తీ చెయ్యాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలని, విద్యార్థులకు ఆర్‌టిసిలో ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, ఎన్‌ఈపి 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని సమావేశం డిమాండ్ చేసింది.

# వాణిజ్య పన్నుల శాఖలో ముగ్గురి బదిలీ

**- అక్కడే తిష్టవేయడంతో ప్రభుత్వం చర్యలు**

**హైదరాబాద్,జూలై15( వెలుతురు):**



వాణిజ్య పన్నులశాఖలో ముగ్గురు అదనపు కమిషనర్లపై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. చాలాకాలంగా డివిజన్లు వదిలి వెళ్లని వీరు అధికారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అదనపు కమిషనర్లుగా పదోన్నతులు పొందినా డివిజన్లు వదిలి వెళ్లడానికి ఈ ముగ్గురు ఒప్పుకోవట్లేదని వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో వీరిపై బదిలీ వేటు పడింది. సికింద్రాబాద్ నుంచి వాసవీ జగన్నాథం, అబిడ్స్ నుంచి లావణ్య, మాదాపూర్ నుంచి గీతకు స్థానభ్రంశం కల్పించింది. వారి స్థానాల్లో ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న జాయింట్ కమిషనర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ వాణిజ్య పన్నుల శాఖ కార్యదర్శి రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో అబిడ్స్ అదనపు కమిషనర్ లావణ్య.. అధికారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు– ఫిర్యాదు అందింది. ఈ వ్యవహారంపై మీడియాలో వచ్చిన కథనాలపై ప్రభుత్వం స్పందించింది. మంగళవారం ఉదయం నుంచి లావణ్యపై వచ్చిన ఫిర్యాదులు, స్పందించిన వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ హరిత.. అబిడ్స్ డివిజన్‌లో చోటు– చేసుకున్న వ్యవహారంపై ఆరా తీసారు. మరోవైపు వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించారు. దీంతో ఖాళీగా ఉన్న పోస్టులకు బదిలీ చేశారు.

# అందోల్ నియోజకవర్గం ఎడ్యుకేషన్, హెల్త్ కేర్ హబ్ గా మారుస్తా

**- అందోల్ నియోజకవర్గంలో పలు పాఠశాలలు, కళాశాలలు పరిశీలించిన మంత్రి**

**- అందోల్ జోగిపేట రహదారి విస్తరణ పనులు పరిశీలించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**







**సంగారెడ్డి జిల్లా వెలుతురు జూలై 15:**
అందోల్ నియోజకవర్గం ను ఎడ్యుకేషన్, హెల్త్ కేర్ హబ్ గా మార్చనున్నట్లు రాష్ట్ర వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్ మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భముగా పలు ప్రభుత్వ విద్యాసంస్థలు, నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు . దఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ ... అందోల్ నియోజకవర్గాన్నిరాష్ట్రంలో ప్రత్యేక ఎడ్యుకేషన్ హబ్ గా మార్చనున్నట్లు తెలిపారు . అన్నిరంగాలలో అభివృద్ధి చేసి, విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రాజెక్టులు చేపట్టినట్టు మంత్రి తెలిపారు. ఆందోల్ నియోజకవర్గంలోని కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా








విద్యాలయ) పాఠశాల ను మంత్రి సందర్శించారు. ఈ పాఠశాలలో CSR నిధులతో నిర్మించిన ఆధునిక డిజిటల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ బ్లాక్, విద్యార్థుల కోసం అందిస్తున్న భోజన మెనూ మొదలైన వసతులను సమీక్షించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలలు , ప్రైవేటు స్కూళ్లకంటే మెరుగైన మౌలిక వసతులతో ముందున్నాయి. విద్యార్థులు క్వాలిటీ విద్యనూ, పోషకాహారాన్నీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అంతేకాక, నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను అందించేందుకు చర్యలు చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. ప్రతి పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్ ఫెసిలిటీలు, కంప్యూటర్ విద్య, సైంటిఫిక్ ల్యాబ్స్ వంటివి అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి వివరించారు. అనంతరం, ఆందోల్ పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ పనులను, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇతర వసతుల మంత్రి స్వయంగా పరిశీలించారు. సామాజిక అవసరాలను తీర్చేలా నర్సింగ్ విద్యార్థులకు అత్యాధునిక వసతులు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. వేగంగా నిర్మాణం పూర్తి చేసి, త్వరలోనే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీని కూడా మంత్రి సందర్శించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ల్యాబ్‌లు, తరగతి గదుల నిర్వహణ లను పరిశీలించి, మెరుగుదలపై సూచనలు ఇచ్చారు. మహిళా విద్యను ప్రోత్సహించేందుకు ఈ పాలిటెక్నిక్ కాలేజీ కీలక పాత్ర పోషించనుందని మంత్రి వివరించారు. పర్యటనలో భాగంగా నాందేడ్ జాతీయ రహదారి నుండి జోగిపేట–ఆందోల్ వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారి పనులు పరిశీలించారు. అందోల్ ఫ్లైఓవర్ నుండి జోగిపేట పట్టణానికి చేరుకునే ప్రధాన మార్గంగా అభివృద్ధి చేస్తున్న ఈ రహదారి ప్రజలకు మెరుగైన రవాణా మౌలిక వసతులు అందించనుందన్నారు . రోడ్డు విస్తరణతో ఆర్థిక కార్యకలాపాలు వేగంగా జరుగుతాయి. ప్రజల రాకపోకలకు సౌలభ్యం కలుగుతుంది. అందుకే ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి , అని మంత్రి నేషనల్ హైవే అథారిటీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# దేశానికి గేమ్ ఛేంజర్‌గా పివి ఆర్థిక సంస్కరణలు

**- దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలు భారత్ గతిని మార్చాయి**

**- బహుభాషా వేత్తయే కాకుండా గొప్పరాజనీతిజ్ఞుడు**

**- పివి కృషితోనే దేశంలో ఐటి విప్లవం సాధ్యమయ్యింది**

**- పివి ఆర్థిక విధానాలపై చంద్రబాబు ప్రశంసలు**

**న్యూఢిల్లీ,జూలై15( వెలుతురు):**
మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పివి తీసుకుని వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజార్‌గా ఆర్థికరంగానికి ఊతంగా నిలిచాయని అన్నారు. దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది పివియేనని అన్నారు. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ దూరదృష్టితో ఆర్థిక విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం వచ్చిందని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. దిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు. మైనారిటీ– ప్రభుత్వంలోనూ పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయీ కొనసాగించారు. వాజ్‌పేయీ హయాంలో హైవేలు, విమానాశ్రయాలు, పోర్టులు వచ్చాయి. 2014లో మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన కూడా అనేక సంస్కరణలు





తీసుకొచ్చారు. మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది. అనేక దేశాలతో ఆయన మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం అని చంద్రబాబు అన్నారు. నేను చాలా అదృష్టవంతుడిని.. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో కలిసి పనిచేసే అవకాశం లభించిందని చంద్రబాబు నాయుడు గుర్తుచేసుకున్నారు.. పీవీ భారత ముద్ద బిడ్డ, భారత రత్న.. అసలుసిసలు తెలుగు బిడ్డ అని కీర్తించారు.. ఆయనతో నాకు మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవని గుర్తుచేసుకున్నారు.. 17 భాషల్లో పీవీ నిష్ణాతుడు.. కానీ, ప్రస్తుతం హిందీ భాష నేర్చుకోవడం పై పెద్ద రాద్దాంతం చేస్తున్నాం అని విమర్శించారు. ఎంతో సంయమనం, ఆలోచనపరమైన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు పీవీ అంటూ కొనియాడారు. గతంలో భారత ఆర్థికాభివృద్ధి రేటు– 3 నుంచి 5 శాతం ఉండేది.. గతంలో భారత దేశానికి చెందిన బంగారాన్ని తాకట్టు– పెట్టే పరిస్థితుల్లో ఉన్నాం.. పిల్లి రంగు నలుపా, తెలుపా అనే వ్యత్యాసంతో చూడరాదు.. ఎలుకను పట్టుకునే పిల్లి అయితే చాలు అన్నారు చంద్రబాబు.. సంక్షోభాన్ని ఒక అవకాశంగా తీసుకోవాలి. సరిగ్గా అదే చేశారు పీవీ నరసింహారావు అని తెలిపారు.. 1991లో దివంగత పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలను ఇప్పుడు దేశ ప్రజలంతా అనుభవిస్తున్నారు.. అన్ని పార్టీల మధ్య రాజకీయ ఏకాభిప్రాయం సాధించడంలో అసాధారణ ప్రతిభాశాలి పీవీ అంటూ ప్రశంసలు కురిపించారు చంద్రబాబు. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా భారత్ ఉంది.. 2028 కల్లా భారత్ మూడవ ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామన్న విశ్వాసం నాకు ఉందన్నారు చంద్రబాబు.. 2047 కల్లా భారత్ ప్రపంచంలోనే నెంబర్ 1 ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు.. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు అమలు చేయడం ప్రారంభించారు.. అప్పట్లో 3 నుంచి 4 వరకు భారత్ ఆర్థికాభివృద్ధి రేటు ఉండేది.. ప్రస్తుతం భారత్ ఆర్థికాభివృద్ధి రేటు– 6 నుంచి 7 వరకు ఉంది. 2047 కల్లా భారత్ వృద్ధి రేటు– 10కి మించి ఉంటుందనే నమ్మకాన్ని చంద్రబాబు నాయుడు వ్యక్తం చేశారు.

# డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్య కేసు

**- భర్తతో పాటు కుటుంబ సభ్యుల అరెస్ట్**

**హన్మకొండ,జూలై15( వెలుతురు):**
డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్య కేసులో ఆమె భర్త సృజన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులైన ప్రత్యూష భర్త సృజన్, ఆయన తల్లిదండ్రులు, సృజన్‌తో వివాహేతర సంబంధం పెట్టుకున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు వివరాలను ఏసీపీ పి.ప్రశాంత్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌తో వివాహేతర సంబంధాన్ని వదిలిపెట్టబోనని భర్త తేల్చిచెప్పడంతోనే డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్యకు పాల్పడినట్లు– కాజీపేట పోలీసులు తెలిపారు. ప్రత్యూష– సృజన్ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. వీరి కుటుంబం హసన్‌పర్తిలోని కాకతీయ వింటేజ్ విల్లాస్‌లో స్థిరపడింది. కొన్నాళ్ల క్రితం ఓ ప్రైవేటు– ఆస్పత్రి పబ్లిసిటీ– కోసం యాజమాన్యం సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌ను పిలిపించారు. ఆమెతో సృజన్‌కు ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. అప్పటి నుంచి కుటుంబాన్ని పట్టించుకోని సృజన్.. భార్యను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. ఇన్‌ఫ్లూయెన్సర్‌ను వదిలిపెట్టలేనని తేల్చి చెప్పాడు. భర్తతోపాటు అత్తమామలు, ఇన్‌ఫ్లూయెన్సర్ వేధింపులకు గురిచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 13న సృజన్, ప్రత్యూష మధ్య గొడవ జరిగింది. వివాహేతర సంబంధాన్ని వదిలేయాలని ఎంత చెప్పినా భర్త తన మాట వినకపోవడంతో మనస్తాపానికి గురైన ప్రత్యూష.. అదే రోజు సాయంత్రం గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భార్య ఎంతసేపటికీ గది నుంచి బయటకు రాకపోవడంతో సృజన్ కిటికీ నుంచి చూడగా.. ప్రత్యూష ఉరివేసుకోవడం కనిపించింది. వెంటనే తన



స్నేహితులకు సమాచారం అందించిన సృజన్.. వారి సాయంతో ప్రత్యూషను ఓ ప్రైవేటు– ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ ఘటనపై హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యూష తల్లి సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రత్యూష మరణించడంతో భర్త సృజన్, అత్తమామలు, ఇన్‌ఫ్లూయెన్సర్ పోలీసుల కంట కనిపించకుండా తప్పించుకొని తిరిగారు. కాకతీయ వింటేజ్ విల్లాస్ వద్ద పోలీసులు గస్తీ కాస్తున్న విషయం తెలియక మంగళవారం ఉదయం ఆ నలుగురు కారులో అక్కడికి చేరుకున్నారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని న్యాయమూర్తి వద్ద ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఆమె ఒంటిపై గాయాలు ఉన్నాయని, వారే హత్య చేశారని ప్రత్యూష తల్లిదండ్రులు ఆరోపించారు.

# బలైన కార్మికులు!

ఈ దేశ అభివృద్ధి శ్రామికుల చెమటతో నిర్మితమైంది. కానీ ఆ శ్రమకు గౌరవం దక్కని పరిస్థితిలో, వారి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే విధంగా వ్యవస్థలు రూపుదిద్దుకుంటున్నాయి. దీనికి ప్రధాన కారణం – అవినీతి అధికారులు. ప్రభుత్వ పనుల నాణ్యత, భద్రతా ప్రమాణాలు, కార్మిక సంక్షేమం అన్నింటిపై పర్యవేక్షణ ఉండాల్సిన అధికారం అధికారులదే. కానీ నిబంధనలకు బదులుగా లంచాలను ప్రామాణికంగా అంగీకరిస్తున్న ఈ వ్యవస్థలో, కార్మికుల ప్రాణాలు విలువ లేకుండా పోతున్నాయి.చాలా పనులలో మౌలిక భద్రతా ప్రమాణాలు పాటించకుండా, తక్కువ నాణ్యత కలిగిన పరికరాలు వాడటం, నిర్ధిష్ట శిక్షణ లేకుండానే కార్మికులను ప్రమాదకరమైన పనులకు దించే దృశ్యాలు రోజూ వార్తల్లో కనిపిస్తున్నాయి. ఇది కేవలం కాంట్రాక్టర్లు మాత్రమే చేస్తున్న పని కాదు, వారి పైన కనుసన్నలుగా ఉండాల్సిన అధికారులు కూడా తాము తీసుకున్న లంచాల కారణంగా కళ్లు మూస్తున్నారు.అవినీతికి బలైపోయే ప్రతి పర్మిట్, అప్రూవల్ వెనుక ఓ కార్మికుని ప్రాణం ఉన్నట్టే. ఇటువంటి వ్యవస్థలో కార్మికులు కేవలం శ్రమికులుగా కాదు %–% నిత్యం మృత్యుతో పోరాడే యోధులుగా మారిపోయారు. నిర్మాణ రంగం, మైనింగ్, ఫ్యాక్టరీలు, ప్రభుత్వ ప్రాజెక్టులు %–% ఎక్కడ చూసినా ఇదే దుస్థితి.

ప్రతీ ఉద్యోగి సురక్షితంగా ఇంటికి చేరే హక్కు కలిగి ఉండాలి. కానీ మనదేశంలో కార్మికుల ప్రాణాలను అధికారుల లంచఖాతాలకే తాకట్టు పెట్టిన పరిస్థితి నెలకొంది. కేవలం ఒక్కో అవినీతి చర్యే అనేక కుటుంబాల ఆశలను చంపేస్తోంది.కాబట్టి ఈ వ్యవస్థపై ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది. భద్రతా ప్రమాణాలు పాటించకుండా పనులు మంజూరు చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పనిసరి. లేదంటే అవినీతి అధికారుల దోపిడీకి కార్మికుల ప్రాణాలు ఇలా ఏటా బలైపోతూనే ఉంటాయి. ఇకప్రతి ప్రమాదం వెనుక ఒక తీరని బాధ ఉంటుంది. మరణించిన వారి కుటుంబాల కన్నీటి వెనుక ఓ శాశ్వతమైన లోటు ఉంటుంది. కానీ ప్రభుత్వ యంత్రాంగానికి ఈ బాధలు ఎప్పటికీ పట్టనట్లే ఉంది. తాజాగా హైదరాబాద్ గుల్జార్ హౌస్‌లో జరిగిన అగ్నిప్రమాదం, సంగారెడ్డి పాశమైలారం పారిశ్రామిక వాడలో సోమవారం సంభవించిన ఘోర ప్రమాదం కార్మికుల ప్రాణాల విలువను ఎలుగెత్తి చూపిస్తున్నాయి. అందరూ చూస్తుండగానే సుమారు 40మంది కార్మికులు అగ్నికి ఆహుతయ్యారు. 10 మంది తీవ్ర గాయాలతో ప్రాణాలతో పోరాడుతున్నారు. కానీ ఈ దుర్ఘటనలకు బాధ్యులెవరు? ఎందుకు పరిశ్రమలపై నిరంతర తనిఖీలు జరగడం లేదు? ఫైర్ సేఫ్టీ లేకుండా వందలాది కంపెనీలు ఎలా నడుస్తున్నాయి?

ఇండస్ట్రీలు స్థాపనకు ముందుగా అనుమతులు ఇవ్వడమే కాకుండా, ఆ తరువాత పనితీరుపై తనిఖీలు చేయాల్సిన బాధ్యత ఫ్యాక్టరీ ఇన్స్పెక్టరేట్‌దే. కానీ వీరు మాత్రం ఎక్కడా కనిపించరు. రియాక్టర్లు అణుబాంబుల్లా పేలుతున్నా, ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నా, వారు మౌనం వహిస్తున్నారు. కార్మికుల ఆరోపణల ప్రకారం, “ఇన్స్పెక్టర్లు పరిశ్రమలకు వెళ్లేది అవగాహన కార్యక్రమాల కోసమే గానీ, భద్రతా తనిఖీల కోసమేమీ కాదు.”ఈ విధంగా తనిఖీల్లో నిర్లక్ష్యం వహించడం వల్లే సిగాచి కంపెనీలో రియాక్టర్ పేలుడు జరిగింది. ఇది ఏకైక ఉదాహరణ కాదు %–% గత ఏడాదిన్నర కాలంలో సంగారెడ్డి పరిధిలో పదుల సంఖ్యలో రియాక్టర్లు పేలిన ఘటనలు సంభవించాయి.పరిశ్రమల పట్ల అగ్నిమాపక శాఖ అధికారుల తీరులోనూ తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తుంది. అగ్నిప్రమాదాలకు సిద్ధంగా ఉండాల్సిన వారు తనిఖీలు చేయకపోవడం, అధునాతన సాంకేతికతను వినియోగించకపోవడం వల్లే విపత్తులు పెద్ద స్థాయిలో మారుతున్నాయి.

ప్రమాదం జరిగిన తర్వాతే అధికారులు రాజకీయ నాయకులు వచ్చి పరిహారం ప్రకటించడం తప్ప, ముందస్తు చర్యలు కనిపించడం లేదు. ఈ అలసత్వమే అమాయకుల ప్రాణాల కోసం సమాధి వేస్తోంది.పర్యావరణ అనుమతులు, భద్రతా ప్రమాణాలు, ఫైర్ సేఫ్టీ లేని పరిశ్రమలు తెలంగాణ రాష్ట్రంలోని పారిశ్రామిక వాడల్లో శతాధికంగా ఉన్నాయి. పాశమైలారం పారిశ్రామిక వాడలోనే దాదాపు 500కు పైగా కంపెనీల్లో సరైన ఫైర్ సేఫ్టీ లేదు. జీడిమెట్ల, కుకట్‌పల్లి, షాద్నగర్ .కొత్తూరు. జడ్చర్ల. మేడ్చల్, చందానగర్ ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి.యజమానులు కేవలం లాభాల కోసమే కంపెనీలు నడుపుతున్నారు. కార్మికుల భద్రత, ఫైర్ ఫైటింగ్ వ్యవస్థలు, బ్రీతింగ్ ఎక్విప్‌మెంట్, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు అన్నీ కేవలం ఓ ఊహాగాధగానే మిగిలిపోయాయి.ప్రతి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామిక అభివృద్ధిని హామీ ఇస్తుంది. కానీ ఈ అభివృద్ధి కార్మికుల రక్తంతో జరగకూడదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలమే అయినా.. ఇప్పటి వరకూ పరిశ్రమలపై తనిఖీలకు సంబంధించి ప్రత్యేక చర్యలు కనిపించలేదు.గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం తరువాతే కొన్ని అధికారులను సస్పెండ్ చేసినా.. అది సమస్య పరిష్కారానికి సరిపోదు. పారిశ్రామిక భద్రతను పునరాలోచించాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వ, రాజకీయ నేతల అండదండలతోనే చాలా పరిశ్రమలు తనిఖీలను దజను చౌక్కాలతో తప్పించుకుంటున్నాయి. అఫీసర్లు వారిని భయపెట్టలేరు. కార్మికుల బతుకుల విలువ కంటే కంపెనీలలాభాలుముఖ్యమవుతున్నాయి. అవినీతితో కూడిన సర్టిఫికెట్లు, తప్పుడు రిపోర్టులు, లైసెన్సుల అనుమతులు ఇవన్నీ బలహీన వ్యవస్థను సూచిస్తున్నాయి. కార్మికుల సంఘాలు ఎంతగా గళం విప్పినా అధికార యంత్రాంగం తలదాచుకుంటూనే ఉంది. ఫ్యాక్టరీ తనిఖీలకు స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేయాలిరాజకీయ, నెపోటిజం ప్రభావం లేకుండా పరిశ్రమలపై కఠిన తనిఖీలు జరగాలి.

ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరి చేయాలి

ప్రతి కంపెనీ నెలకు ఒకసారి తమ సురక్షిత వ్యవస్థపై రిపోర్ట్ సమర్పించాలి.పరిశ్రమల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ప్రాణనష్టం జరిగితే యజమానులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తప్పనిసరి.

## ఫైర్ సేఫ్టీ లేకపోతే తక్షణ పరిశ్రమల మూసివేత

హజార్డస్ మేటీరియల్ వినియోగించే కంపెనీలకు స్టాండర్డ్ ఆడిట్ తప్పనిసరి.వీళ్లందరూ జీతాలు ప్రజల సొమ్ముతో తీసుకుంటున్నారు. కానీ అదే ప్రజలు కార్మికులుగా పనిచేస్తూ చావుకు గురవుతున్నారు. ఇది వ్యవస్థ మీదే కాక, మానవత్వంపై అవమానం. అధికారుల అలసత్వం, ఫైర్ ఇన్స్పెక్టర్ లాలూచీ, రాజకీయ అండదండల వల్ల సామాన్య కార్మికులు బలికావడం దేశానికి మచ్చతొగిన విషయమే.ఈ పరిస్థితులన్నింటికి మార్గం ప్రజల గళమే. కార్మికుల సంఘాలు, స్వతంత్ర సంఘాలు, మీడియా ఈ అంశంపై పోరాటం చేయాలి. ఒక పరిశ్రమలో ఒక ప్రాణం పోతే.. ఆ సమాజం చలించాలి. కానీ రోజుకో సంఘటనను మర్చిపోతూ, కొత్త వార్తలకే పరిమితమవుతున్నా ప్రజల విస్మృతి కలత కలిగించే అంశం.ప్రభుత్వం తన పాత్రను గుర్తించాలి. పరిశ్రమల అభివృద్ధి పేరుతో ప్రాణాలతో ముడిపడి ఉండే కార్మికుల హక్కులను తుంచేయకూడదు. ప్రతి కంపెనీలో ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలు చేయించాలి. పరిశ్రమలు లాభపడాలి. కానీ కార్మికుల ప్రాణాలు కాదు.

## పారిశ్రామిక ప్రమాదాలు - నిర్లక్ష్యం మరణాల బాట!

రాష్ట్రంలో పరిశ్రమల పెరుగుదల దేశీ, విదేశీ పెట్టుబడులకు వేదికగా మారుతోంది. అయితే అదే స్థాయిలో పారిశ్రామిక ప్రమాదాలు కూడా పెరుగుతుండటం ఆందోళనకర విషయం. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (NCRB) గణాంకాల ప్రకారం గత ఐదేళ్లలో రాష్ట్రంలో 600కి పైగా పారిశ్రామిక ప్రమాదాలు సంభవించాయి. వీటివల్ల దాదాపు 1,120 మంది ప్రాణాలు కోల్పోయారు. అంటే సగటున ప్రతి రెండు రోజులకో ప్రమాదం జరుగుతోంది. ఇది పరిశ్రమలలోని నిర్లక్ష్యానికియిలోని గౌరవించని వ్యవస్థలకు నిదర్శనం.ప్రత్యేకంగా ఫార్మా యూనిట్లు తీవ్రంగా ప్రమాదాలకు గురవుతున్నాయి. గత పదేళ్లలో ఈ యూనిట్లలో 102 భారీ అగ్నిప్రమాదాలు సంభవించాయి. అగ్నిమాపక శాఖ లెక్కల ప్రకారం వీటివల్ల దాదాపు రూ.100 కోట్ల మేర ఆస్తినష్టం జరిగింది. అంతేకాదు, దాదాపు ప్రతి ఘటనలో ప్రాణ నష్టమూ సంభవించింది. ఆర్థిక నష్టాన్ని తిరిగి పొందగలిగినా, కోల్పోయిన ప్రాణాలను తిరిగి పొందలేము.పారిశ్రామిక ప్రమాదాలకు ప్రధానంగా కింది కారణాలు విశ్లేషించవచ్చు, నిర్వహణలో నిర్లక్ష్యం, పరిశ్రమల నిర్వహణ హాల్లో ముడి సరుకుల నిల్వ, ఉత్పత్తుల నిల్వ, రవాణా విషయంలో తగిన నియమ నిబంధనలు పాటించకపోవడం ప్రమాదాలకు దారితీస్తోంది.

## భద్రతా చర్యల లోపం:

భారీ యంత్రాల చుట్టూ రక్షణ చర్యల లోపం, పిట్స్ వద్ద జాగ్రత్తల లోపం, యంత్ర భాగాల్లో ఖీలు సరిగా లేకపోవడం కూడా ప్రమాదాల కారకాలు.పరిశుభ్రత, గాలి,

## వెలుతురు లోపం:

పరిశ్రమల్లో సరైన గాలి ప్రసరణ, వెలుతురు, ఉష్ణోగ్రతలు లేకపోవడం కార్మికుల ఆరోగ్యానికి హానికరం కావడమే కాకుండా, ప్రమాద స్థితిని పెంచుతోంది. రసాయనాల నిర్వహణలో తక్కువ జాగ్రత్తలు, హానికర రసాయనాలను సురక్షితంగా నిల్వ చేయకపోవడం, పారవేయకపోవడం వల్ల అగ్నిప్రమాదాలు, వాయు లీకేజీలు సంభవిస్తున్నాయి.

## నైపుణ్యం లేని కార్మికులు:

తక్కువ వేతనాల ఆశతో యాజమాన్యాలు శిక్షణ లేని కార్మికులను నియమిస్తున్నారు. వారిలో రసాయనాలపై అవగాహన లేకపోవడం, భద్రతా ప్రమాణాలపై సమాచారం లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.పాత, కాలం చెల్లిన యంత్రాలు: అధునాతన సాంకేతికతకు మారకుండా, పాత యంత్రాలను కొనసాగించడం వల్ల అవి విఫలమై ప్రమాదాలకు దారితీస్తున్నాయి.ఈ పరిస్థితులకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం, పరిశ్రమలు కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి, ప్రతి పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులకు నెలవారీ భద్రతా శిక్షణ ఇవ్వాలి.

పాత యంత్రాలను తొలగించి ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన పరికరాలను వినియోగించాలి. ప్రతి ఆరు నెలలకు పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై ఆడిట్ చేసి నివేదిక రూపొందించాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే యాజమాన్యాలపై జరిమానాలు విధించడంతో పాటు, ప్రాణనష్టం జరిగిన సంఘటనలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.పారిశ్రామిక అభివృద్ధి అవసరం. కానీ అది ప్రాణ నష్టాన్ని మూల్యంగా చెల్లించాల్సిన పరిస్థితి కాకూడదు. పరిశ్రమల భద్రతా ప్రమాణాల అమలుపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. కార్మికుల ప్రాణాలు సురక్షితంగా ఉంటేనే పరిశ్రమల అభివృద్ధి నిలకడగా ఉంటుంది. అభివృద్ధికి భద్రత మూలతత్వం కావాలి, వ్యర్థంగా ప్రాణాలు పోకుండా చూడటమే నిజమైన అభివృద్ధి,

ప్రతిరోజూ దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లే శ్రమికులే పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. రక్షణ లేకుండా, నిబంధనలు పాటించకుండా, తగిన ఉపాధి భద్రత లేకుండా పనిచేస్తున్న వలస కార్మికులు విషాదకర ఘటనలకు బలవుతున్నారు. పరిశ్రమలలోని యజమానులు తగిన జాగ్రత్తలు పాటించకపోవడం, ప్రభుత్వ తనిఖీల విఫలం, విపత్తులకు ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమవడం కారణంగా కార్మికుల ప్రాణాలు తీసే ఘటనలు వరుసగా జరుగుతున్నాయి.గతేడాది జూన్‌లో రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం సౌత్లస్ ఫ్యాక్టరీలో ఐదుగురు కార్మికులు మృత్యువాత పడిన సంఘటన మరవకముందే, తాజాగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో మరో దుర్ఘటన జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనలు కార్మికుల భద్రతపై రాజధాని పరిధిలోనే సందేహాలు తలెత్తేలా చేస్తున్నాయి. పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు, రసాయనల లీకేజీలు, యంత్రాల ఉత్కంఠభరిత పనితీరు వలన ప్రమాదాలు సహజంగా ఉన్నా... తగిన భద్రతా చర్యలు లేకపోవడమే కార్మికుల బలిపశువులుగా మారడానికి కారణం. అధికారుల నిర్లక్ష్యం, తనిఖీలు కేవలం కాగితాల్లో పరిమితం కావడం, పరిశ్రమ యజమానుల రాజకీయ అనుసంధానాలు వీటన్నింటి వలన కార్మికులకు న్యాయం దొరకడం లేదు. ప్రమాదాల తరువాత చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే తాత్కాలిక పరిహారంతో సమస్య పరిష్కారం కాదు. కార్మికుల ప్రాణ భద్రతకు సంబంధించి వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉంది.పరిశ్రమలకు లైసెన్సులు మంజూరు చేసే ముందు భద్రతా ప్రమాణాలపై సీరియస్‌గా పరిశీలన చేయాలి. అధికారులపై జవాబుదారీతనాన్ని విధించాలి. కార్మికులకూ భద్రతపై శిక్షణ ఇవ్వాలి. అత్యవసర సందర్భాల్లో ఎలా స్పందించాలో విద్యనివ్వాలి. కార్మిక సంఘాల భాగస్వామ్యంతో పరిశ్రమల్లో భద్రతా సమీక్షలు జరగాలి.భారతదేశం వృద్ధి చెందాలంటే పరిశ్రమల అభివృద్ధి అవసరం. కానీ, అభివృద్ధి శ్రామికుల శవాలపై నడవకూడదు. ప్రభుత్వం, పరిశ్రమ యజమానులు, కార్మిక సంఘాలు – అందరూ కలిసి భద్రతా సంస్కృతిని అమలు చేయాల్సిన అవసరం ఇప్పటికీ అత్యవసరమైంది.

## పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యం

### - ఒక ప్రమాదకర దృష్టికోణం

అనేక పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కేవలం కాగితపైనే ఉండిపోతున్నాయన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. రికార్డుల తనిఖీల కోసం మాత్రమే పరిశ్రమల వద్దకు వెళ్లే అధికారి వ్యవస్థ, భద్రత విషయంలో ప్రాథమిక కర్తవ్యాలను విస్మరించుతోందని నిపుణులు విమర్శిస్తున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాల్సిన అధికారుల దృష్టిసారింపు లోపించడం, అనేక ప్రమాదాలకు నాంది పలికే పరిస్థితిని కల్పిస్తోంది.ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా కొన్ని ప్రమాదకర పరిశ్రమలలో రియాక్టర్లు, బాయిలర్ల నిర్వహణ సరిగా లేకపోవడాన్ని పేర్కొనవచ్చు. బాయిలర్ల ప్రక్షాళన, మెయింటెనెన్స్ వంటివి నిర్దిష్ట కాల వ్యవధుల్లో తప్పనిసరిగా చేయాల్సి ఉంటేనూ, వాటిని మినహాయిస్తూ కొందరు యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇందుకు ప్రభుత్వ యంత్రాంగం పెద్దగా స్పందించకపోవడం మరింత ఆందోళన కలిగించే అంశం.కేవలం ప్రమాణాల పత్రాలు చూపిస్తూ భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నట్టు తెలిపే ఈ ‘ఫార్మాలిటీ’ వ్యవస్థ దురదృష్టకరం. అసలు లోపాలు గుర్తించి, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులకే సరైన శిక్షణ లేకపోవడం కూడా ఒక కారణం. ఉన్నతాధికారులు తరచుగా ఫీల్డ్ తనిఖీలు చేయడం మానేయడం వల్ల, నిమ్నస్థాయి అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం తన బాధ్యతను పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. తగిన నియంత్రణలు లేకపోతే భవిష్యత్తులో అనేక పరిశ్రమల వద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. గ్యాస్ లీక్‌లు, పేలుళ్లు, అగ్నిప్రమాదాలు వంటి ఘటనలు గతంలో సంభవించాయి. వాటినుంచి బుద్ధి తీసుకోకపోతే పునరావృతమయ్యే ప్రమాదం ఉంది.అదనంగా, యాజమాన్యాలు కూడా లాభాల మీద మాత్రమే దృష్టి పెట్టకుండా కార్మికుల భద్రతపై సరైన పెట్టుబడులు పెట్టాలి. బాయిలర్, రియాక్టర్ వంటి హై రిస్క్ యంత్రాల నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి. ఎప్పటికప్పుడు ఎమర్జెన్సీ డ్రిల్‌లు నిర్వహించి, సిబ్బందికి అవగాహన కల్పించాలి.మొత్తానికి పరిశ్రమల భద్రత పట్ల అధికారుల దౌర్జన్యం, యాజమాన్యాల నిర్లక్ష్యం కలిసి సామాన్య కార్మికుడి ప్రాణాన్ని హరించే ప్రమాదకర పరిస్థితిని సృష్టిస్తున్నాయి. దీనిని సవాల్‌గా స్వీకరించి, పారదర్శక వ్యవస్థతో పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాల జోక్యం, ప్రజాసంఘాల నిఘా, మీడియా కంటెంపోరరీ రిపోర్టింగ్ ఇవన్నీ కలిసి పరిశ్రమల భద్రతా సంస్కృతిని తీర్చిదిద్దేలా ఉండాలి.

## ఇండస్ట్రియల్ పేలుళ్లు - నిర్లక్ష్యానికి పర్యవసానాలు

తెలంగాణలోని మెట్ల పారిశ్రామికవాడ ఫేజ్–4లోని అరోరా ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో 2024 నవంబర్ 20న జరిగిన రియాక్టర్ పేలుడు ఘటన రాష్ట్ర పారిశ్రామిక భద్రతపై మళ్లీ ప్రశ్నలు వేస్తోంది. ఈ ప్రమాదంలో ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఇదంతా పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై నిర్లక్ష్యం వల్లనే జరుగుతోంది అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి ఘోర ఘటనలు కొత్తవి కావు. 2019 జూలై 2న మికవాడలోని జీవీకే బయోకెమికల్స్‌లో కూడా రియాక్టర్ పేలి ఒకరు చనిపోగా, నలుగురు గాయపడ్డారు. 2020 ఫిబ్రవరి 26న గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్‌లో అదే విధంగా రియాక్టర్ పేలడంతో మరొకరి మృతి, ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. ఇదే పరిశ్రమల్లో పూర్వంలోనూ ఇలాంటి ఘటనలు జరగడం గమనార్హం. దీనివల్ల ప్రభుత్వ యంత్రాంగం చొరవ తీసుకుని పరిశ్రమల భద్రతపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం మరోసారి స్పష్టమవుతోంది.ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం %–% పరిశ్రమల్లో నిరంతర భద్రతా తనిఖీలు లేకపోవడమే. డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అనే వ్యవస్థ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించడాన్ని పర్యవేక్షించాల్సి ఉంది. కానీ వారు తరచుగా నామమాత్ర తనిఖీలు మాత్రమే చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత నోటీసులు జారీ చేయడం, హుందాగా ఒక నివేదిక తయారు చేయడం %–% అక్కడితో వ్యవహారం ముగుస్తోంది. ఇదంతా పరిశ్రమల యజమానులకు మక్కువగా మారింది. ఫ్యాక్టరీలలో ఫైర్ ఆడిట్స్, భద్రతా ప్రమాణాల అమలు, టెక్నికల్ నవీకరణలు వంటి అంశాలు ఏటా చేయాల్సి ఉంటుంది. కానీ అవన్నీ కేవలం మెమోలో మాత్రమే ఉండి, అమలులో లేవు. ఫైర్ ఆడిట్లు కూడా మొక్కుబడిగా నిర్వహించబడుతున్నాయి. ఈ పరిస్థితుల వల్లే చిన్న లోపాలు పెద్ద ప్రమాదాలకు దారితీస్తున్నాయి. అనుభవజ్ఞులైన శ్రామికులు లేకపోవడం, కొత్త ఉద్యోగులకు తగిన శిక్షణ కల్పించకపోవడం కూడా ప్రధాన కారణాల్లో ఒకటి.కార్మికుల డిమాండ్‌లు కూడా సమంజసమైనవే. ప్రతి పరిశ్రమలో అత్యవసర వైద్య సదుపాయాలు, అగ్ని మాపక పరికరాలు అందుబాటులో ఉండాలి. ప్రమాదాల సమయంలో స్పందన వేగంగా ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. పర్యావరణ ప్రమాణాలను గౌరవిస్తూ శుభ్రమైన వాతావరణం కల్పించాలి. ఇవన్నీ ఒక కంపెనీకి బేసిక్ రూల్స్ కావాలి, కానీ మన పరిశ్రమల్లో ఇవి గాలికొద్దీ నడుస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఘటనలు పరిశ్రమలపై భద్రతా నియంత్రణ వ్యవస్థ పూర్తిగా విఫలమైందనే సంకేతాలను ఇస్తున్నాయి. రియాక్టర్ పేలుళ్ల నుంచి కార్మికులను రక్షించడానికి ప్రభుత్వం, పరిశ్రమ యాజమాన్యాలు, పరిశ్రమల పరిశీలనా సంస్థలు సమన్వయంగా పనిచేయాలి. ఫ్యాక్టరీ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, బాధ్యతను వదులుకునే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి.ఇది కేవలం పారిశ్రామిక భద్రతకు సంబంధించిన సమస్య కాదు. ఇది కార్మికుల ప్రాణాలకు సంబంధించి అత్యంత అత్యవసర అంశం. ఒకరే అయినా ప్రాణాలు కోల్పోతే, అది మానవత్వానికి దెబ్బ. ప్రతి ప్రమాదం తర్వాత విచారణ కమిటీలు, నివేదికలు రావచ్చు కానీ, నిద్రలేచేది ఎప్పుడో కాదని చెప్పాల్సిందే. భవిష్యత్‌లో మరిన్ని ప్రాణాలు నష్టమవకుండా ఉండాలంటే – పరిశ్రమల భద్రతపై సమగ్ర కార్యాచరణ అవసరం ఎంతైనా ఉంది.



మన్నారం నాగరాజు

# మెదక్ జిల్లా కాంగ్రెస్ నేత హత్య

**- అనుమానాస్పద మృతిపై పోలీసుల దర్యాప్తు**

**మెదక్,జూలై15( వెలుతురు):**




మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతరకు చెందిన కాంగ్రెస్ యువనేత మారెల్లి అనిల్ (35) అనుమానాస్పద రీతిలో మృతిచెందాడు. అతని కుడి భుజం నుంచి రెండు బుల్లెట్లు– దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అయితే ప్రత్యర్థులు ఆయనను కాల్చి చంపినట్లు తెలుస్తోంది. రియల్ వ్యవహారంలో ఈ ఘటనజరిగిందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శవపరీక్ష కోసం అనిల్ మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న అనిల్ తొలుత రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు– ప్రకటించారు. పెట్రోలు బంక్ నిర్వహిస్తున్న అనిల్.. సోమవారం రాత్రి మెదక్ నుంచి స్వగ్రామానికి కారులో బయల్దేరాడు. ఇదే మండలం చిన్నఘనపూర్ విద్యుత్తు ఉపకేంద్రం వద్ద కారు అదుపు తప్పి కల్వర్టుకు వాహనం ఢీకొట్టింది. దీంతో కారు పొలాల్లోకి దూసుకెళ్లింది. అనిల్‌కు తీవ్రగాయాలు కావడంతో అక్కడున్న వారు గమనించి మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. అయితే పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించగా బుల్లెట్ల విషయం వెలుగులోకి వచ్చింది. ప్రత్యర్థులు కారు ఆపి తుపాకీతో కాల్చినట్లు ప్రచారం సాగుతోంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

**- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు**

**హైదరాబాద్,జూలై15( వెలుతురు):**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. 17వ తేదీన జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8 .30 గంటల పాటు– ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు– తెలుస్తుంది. ??ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా



స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి పోయారు. దీంతో విదేశాల నుంచి ఆయన్ని రప్పించేందుకు సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆ క్రమంలో ప్రభాకర్ రావు సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు కూడా ప్రభాకర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వానికి గడువు సైతం విధించింది. అయితే తమ విచారణలో ప్రభాకర్ రావు నోరు విప్పక పోవడంతో.. సుప్రీంకోర్టుకు వెళ్లాలనే భావనలో సిట్ అధికారులు ఉన్నట్లు– తెలుస్తుంది. ప్రభాకర్ రావు వద్ద నుంచి మరిన్ని వివరాలు రాబట్టాలనే కోణంలో సిట్ అధికారులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు.

# రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు

**- డిప్యూటీ సింఎం భట్టికి బిజెపి అధ్యక్షుడు లీగల్ నోటీసులు**

**హైదరాబాద్,జూలై15( వెలుతురు):**

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు షాక్ ఇచ్చారు. రోహిత్ వేముల ఆత్మహత్మపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరించారు. గతంలో కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని బీజేపీ చీఫ్ తరపు న్యాయవాది అటాచ్ చేశారు. నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో డిప్యూటీ– సీఎం మల్లు భట్టివిక్రమార్క బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుపైన సంచలన ఆరోపణలు చేశారు. ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీ–ల స్థితిగతులపై మాట్లాడుతూ.. హెచ్‌సీయూ లో విద్యార్థుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రయత్నించారని ఆరోపించారు. బీజేపీ అధిష్ఠానం తెలంగాణ నూతన అధ్యక్షుడిగా రాంచందర్‌రావును ఎంపిక చేయడాన్ని తప్పుపడుతూ.. రోహిత్ వేముల హత్యకు కారకులైనవారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాంచందర్‌రావు నియామకం ఎంత మాత్రం సమంజసం కాదని కామెంట్ చేశారు. దీనికి కౌంటర్‌గా మంగలశారం బీజేపీ చీఫ్ లీగల్ నోటీసులు పంపించారు.

# సొంత జిల్లాకు మంత్రి దూరం

## కుయ్యో..మొర్రో అంటున్న కెనడా, బ్రెజిల్




**న్యూఢిల్లీ, జూలై 15, ( వెలుతురు)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున?్న విధానాలు ఇటు అమెరికన్లతోపాటు అటు ప్రపంచ దేశాలకు నచ్చడం లేదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. తీసుకుంటన్న నిర్ణయాలు వివాదాస్పదమవుతున్నాయి. వాణిజ్యం విషయంలో విధిస్తున్న టారిఫ్‌లతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపుతోంది. తమకు అనుకూలంగా లేని, తమ మాట వినని దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు విధిస్తున్నారు. తాజాగా బ్రెజిల్, కెనడాపై టారిఫ్ మోత మోగించాడు. కెనడాపై 35 శాతం సుంకం, ఇతర వాణిజ్య భాగస్వాములపై 15–20 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ నిర్ణయం కెనడాతో వాణిజ్య ఒత్తిడిని పెంచింది. ఇక బ్రిక్స్ సమావేశం, ప్రత్యేక కూటమి నేపథ్యంలో బ్రెజిల్‌పైనా 50 శాతం సుంకాలు విధించారు. దీంతో బ్రెజిల్‌లో అమెరికాకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.డొనాల్డ్ ట్రంప్ కెనడా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 35 శాతం సుంకం విధించనున్నట్లు ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ సుంకం గతంలో విధించిన 25 శాతం సుంకం కంటే అధికం. కెనడా ప్రతీకార సుంకాలు విధిస్తే ఈ రేటు మరింత పెరుగుతుందని ట్రంప్ హెచ్చరించారు. ఫెంటనిల్ డ్రగ్ దిగుమతులను నియంత్రించడంలో కెనడా విఫలమైందని, అమెరికా వాణిజ్య లోటును పెంచే వాణిజ్య విధానాలను అనుసరిస్తోందని ట్రంప్ ఆరోపించారు. ఈ సుంకం కెనడా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. కెనడా ఎగుమతులలో 75 శాతం అమెరికాకు వెళ్తుంది. ట్రంప్ ఈ చర్య వాణిజ్య ఒప్పందాలను ఒత్తిడి చేయడానికి, ఫెంటనిల్ వంటి సమస్యలపై కెనడా నుంచి సహకారం రాబట్టడానికి ఒక వ్యూహంగా కనిపిస్తుంది.ఇక బ్రెజిల్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. దీంతో సావో పాలోలోని పాలిస్టా అవెన్యూలో వేలాది మంది నిరసనకారులు ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ, నినాదాలతో ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ విధానాలను ప్రజల శత్రుత్వంగా అభివర్ణించిన నిరసనకారులు, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారో విచారణకు సంబంధించి ట్రంప్ టారిఫ్‌లను రాజకీయ ఒత్తిడిగా భావిస్తున్నారు. 50 శాతం సుంకం బ్రెజిల్ ఎగుమతులను, ముఖ్యంగా ఉక్కు, అల్యూమినియం, వ్యవసాయ ఉత్పత్తులను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ నిరసనలు ట్రంప్ వాణిజ్య విధానాలు కేవలం ఆర్థిక చర్యలు మాత్రమే కాక, రాజకీయ ఒత్తిడి సాధనంగా కూడా పనిచేస్తున్నాయని భావిస్తున్నారు.కెనడా ఇప్పటికే అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలను విధించింది. ట్రంప్ హెచ్చరికల ప్రకారం, కెనడా మరిన్ని సుంకాలు విధిస్తే, అమెరికా టారిఫ్‌లు మరింత పెరుగుతాయి. బ్రెజిల్ కూడా ప్రతీకార సుంకాలను పరిశీలిస్తోంది. ఇది గ్లోబల్ వాణిజ్యంలో అస్థిరతను పెంచనుంది. ఈ టారిఫ్‌లతో అమెరికా వినియోగదారులకు వస్తువుల ధరలు పెరగడం, ఆటోమొబైల్, ఉక్కు, అల్యూమినియం వంటి పరిశ్రమలపై ప్రభావం పడనుంది. ఇది వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది.గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితిని సృష్టిస్తుంది.

## భారీగా తగ్గిన బియ్యం ధరలు



**హైదరాబాద్, జూలై 15, ( వెలుతురు)**

తెలంగాణలో సన్న బియ్యం ధరలు భారీగా తగ్గాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రేట్లు అమాతం దిగి వచ్చాయి. గతంలో క్వింటా రూ. 5–6 వేల మధ్య పలికిన ధరలు, ప్రస్తుతం భారీగా తగ్గాయి. క్వింటా సన్నబియ్యం రూ.4– 4,500 వేల మధ్య దొరుకుతున్నాయి. సన్న వడ్లకు సర్కార్ బోనస్ ప్రకటించటం, రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం, మూడు నెలల రేషన్ కింద సన్న బియ్యం ఒకేసారి పంపిణీ చేయడంతో మార్కెట్‌లో బియ్యం ధరలు గణనీయంగా తగ్గాయి.రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ సన్న వడ్లపై రూ.500 బోనస్ ప్రకటించడంతో సన్న వడ్ల సాగు విస్తీర్ణం దాదాపు రెట్టింపు అయింది. దీంతో ధాన్యం దిగుబడి భారీగా పెరిగి, సప్లై కూడా పెరిగింది. ఇది ధరలపై ప్రభావం చూపింది. రాష్ట్రవ్యాప్తంగా 2.60 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులకు 17,349 రేషన్ షాపుల ద్వారా గత నెలలో మూడు నెలలకు సంబంధించి 4.73 లక్షల టన్నుల సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ భారీ పంపిణీ కారణంగా బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం డిమాండ్ గణనీయంగా తగ్గింది.దానికి తోడు తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల నుండి సన్న బియ్యం ఆర్డర్లు తగ్గడం కూడా ధరల పతనానికి మరో కారణమని వ్యాపారులు చెబుతున్నారు.కాగా, జూన్ నుంచి క్రమంగా బియ్యం ధఅలు తగ్గుతున్నాయి. జూలై మొదటి వారంలో మరింత పడిపోయాయి. గత ఏడాది క్వింటాల్ రూ.5,600 ఉన్న హెచ్ఎంటీ రకం బియ్యం ధర ఇప్పుడు రూ.4,600కు తగ్గింది. కర్నూల్ మసూరి రకం రూ.4,000కు చేరుకోగా, జై శ్రీరాం రకం రూ.5,800 నుంచి రూ.4,600కు పడిపోయింది. ఆర్ఎన్ఆర్, సాంబా రకాల ధరలు కూడా క్వింటాల్ రూ.1,000 వరకు తగ్గాయి.తగ్గిన ధరలు మధ్యతరగతి వినియోగదారులకు ఎంతో ఊరట కలిగిస్తున్నాయి. రేషన్ కార్డులు లేని సుమారు 30 లక్షల కుటుంబాలకు, నెలకు 60 వేల టన్నుల బియ్యం అవసరం ఉండగా.. వారికి ఈ ధరల తగ్గుదల లాభదాయకంగా మారింది. అయితే, బహిరంగ మార్కెట్‌లోని బియ్యం వ్యాపారులకు గిరాకీ 20 శాతానికి పైగా పడిపోయింది. హైదరాబాద్ నగరంలోని రైస్ షాపుల్లో రోజువారీ కొనుగోళ్లు భారీగా తగ్గాయని, కొన్ని ప్రాంతాల్లో బోనీ కూడా లేదని వ్యాపారులు వాపోతున్నారు. గతంలో నెలకు 250 క్వింటాళ్ల బియ్యం అమ్మిన షాపులు ఇప్పుడు 100 క్వింటాళ్లు కూడా అమ్మలేని పరిస్థితి నెలకొందని రామంతపూర్‌కు చెందిన ఓ హోల్‌సేల్ వ్యాపారి ఆందోళన వ్యక్తం చేశారు.

## షార్ట్ సర్క్యూట్ తో గృహోపకరణలు దగ్ధం

**నందిగామ జూలై 15, ( వెలుతురు)**

నందిగామ మండలం అనాసాగరం గ్రామానికి చెందిన చాపల మల్లికార్జునరావు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూడ్ కావడంతో బలుపు పగిలి మంటలు సోఫా మీద పడి గృహోపకరణ వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి, సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. మల్లికార్జున రావు తో పాటు భార్య నవదుర్గ కు గాయాలయ్యాయి.

## పాపం ..వివేక్



**అదిలాబాద్, జూలై 15, ( వెలుతురు)**

రాష్ట్ర మంత్రి అంటే రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లిరావచ్చు.. కానీ, ఓ మంత్రి మాత్రం తన సొంత పార్టీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో మాత్రం కాలు పెట్టలేకపోతున్నారు. కాదు.. కాదు.. కాలు పెట్టనివ్వడం లేదు. మంత్రి మా నియోజకవర్గంలోకి రావొద్దంటూ సొంత పార్టీ నేతలే హెచ్చరించడంతో మంత్రి అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇటీవలే కొత్తగా మంత్రి వర్గంలోకి వచ్చిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్‌స్వామికి సొంత పార్టీ కాంగ్రెస్‌లో, పైగా సొంత జిల్లాలోనే తలనొప్పులు తప్పడం లేదు. ఎన్నికల వరకు వేరే పార్టీలో ఉన్న వివేక్ వెంకట్ స్వామి ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆయన వచ్చీ రావడంతోనే తనకు, తన అన్న వినోద్ కు టిక్కెట్టు సాధించుకున్నారు. అంతేకాకుండా, తన కొడుకు వంశీకి సైతం పెద్దపల్లి ఎంపీ టిక్కెట్టు సాధించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీలుగా తండ్రీకొడుకు గెలుపొందారు. ఇదంతా ఒక్కెత్తు కాగా, మరో బంపర్ ఆఫర్ కొట్టేశారు. కొద్ది రోజుల కిందట జరిగిన మంత్రి వర్గ విస్తరణలో మంత్రి కూడా అయ్యారు. అయితే, ఇన్ని రోజులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి పదవిపై ఆశపెట్టుకున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావ్ అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. తాను ఎన్నో ఏండ్లుగా పార్టీని పట్టుకుని ఉంటున్నానని, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సైతం ఆయన పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నానని, తనపై ఎన్నో కేసులు కూడా నమోదు అయినా, వాటన్నింటిని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేశానని ప్రేంసాగర్ రావ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ లో నిర్వహించిన భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర, ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను సైతం విజయవంతం చేయడంలో ప్రేమ్ సాగర్ రావ్ కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ అధిష్టానం ఏం ఆలోచించిదో ఏమో కానీ... ప్రేమ్ సాగర్ రావ్ ను కాదని వివేక్ కు మంత్రి పదవి కట్టబెట్టింది. దీంతో అటు ప్రేం సాగర్ రావ్, ఆయన అనుచరవర్గం ఇప్పుడు వివేక్ అంటే మండి పడుతున్నారు. తాము ఎన్నో ఏండ్లుగా కష్టపడి పార్టీని కాపాడుకుంటూ వస్తే కేసులకు భయపడకుండా, ఒత్తిళ్లకు తలొగ్గకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటే.. అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వివేక్ ను మంత్రి చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ లో ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావ్ ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి మంత్రి పదవి గురించి నిలదీశారు. పార్టీ కోసం కష్టపడ్డది తామైతే ఫలితం దక్కింది మరొకరికి అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆయనకు చీఫ్ విప్ పదవి ఇవ్వాలని అధిష్టానం భావించింది కానీ ఆ ఆఫర్ ను ప్రేమ్ సాగర్ రావ్ తిరస్కరించారు. తనకు మంత్రి పదవి తప్ప వేరే ఏం వద్దంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయారు. దీంతో తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆయనను కలిసి బుజ్జగించి.. మరో మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పించే దిశగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ తమ నేతకు అన్యాయం చేసిందని ఆగ్రహంతో ఉన్న ప్రేమ్ సాగర్ రావ్ అనుచరులు తమ నేతకు దక్కాల్సిన మంత్రి పదవి గద్దలా తన్నుకుపోయిన గడ్డం వివేక్ పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో తన కొడుకు వంశీకృష్ణను గెలిపిస్తే ప్రేంసాగర్ రావ్ మంత్రి పదవికి తాను అడ్డురానని చెప్పిన వివేక్.. తీరా మంత్రి కావడం వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రేంసాగర్ రావ్ ఆయన అనుచరవర్గం తమ నియోజకవర్గంలో అడ్డుపెట్టొద్దని ఏకంగా మంత్రి వివేక్ కే అల్టిమేటం జారీ చేశారు. ఒకవేళ మంత్రి మంచిర్యాల వస్తే గొడవలు తప్పవని, ఆయనను మంచిర్యాల అడుగుపెట్టనీయమని ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ సైతం నా నియోజకవర్గంలో నేనే రాజు.. నేనే మంత్రి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారికి న్యాయం చేసేలా తాను ముందుంటానన్నారు. దీంతో మంత్రి వివేక్ సైతం ఆయన నియోజకవర్గంలో ఎందుకైనా మంచిదని, ఆ నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు.

జిల్లా కేంద్రమైన మంచిర్యాలలో అడుగుపెట్టకుండా మంత్రి వివేక్ సైతం జాగ్రత్త పడుతున్నారు. మంత్రి పదవి ప్రమాణ స్వీకారం చేసినప్పుడు సైతం ఇందారం మీదుగా చెన్నూరు నుంచి అటు వైపుగా మందమర్రి వెళ్లిన మంత్రి మంచిర్యాలలో తన నివాసానికి వెళ్ళి హైదరాబాద్ కు వెళ్ళిపోయారు. ప్రేంసాగర్ రావ్, ఆయన అనుచరుల హెచ్చరికల వల్ల.. పార్టీ పెద్దలను సైతం నొప్పించడం ఇష్టంలేక మంత్రి వివేక్ వెంకటస్వామి మంచిర్యాల నియోజకవర్గానికి రావడం లేదు. తన నియోజకవర్గ అభివృద్ధి ఆగకుండా చూసుకుంటున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావ్, ఆయన అనుచరులు మంత్రిని మాత్రం నియోజకవర్గంలో అడుగుపెట్టనిచ్చేది లేదని భీష్మించుకున్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహా ముగ్గురు మంత్రులు జిల్లా ఇన్చార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటించి.. మంచిర్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి సహా, ముగ్గురు మంత్రులు తన సొంత జిల్లాకు వచ్చినప్పటికీ ఈ కార్యక్రమానికి సైతం మంత్రి వివేక్ హాజరుకాలేదు.ఇదే సమయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అటూ మంచిర్యాల జిల్లాలో ఉప ముఖ్యమంత్రి సహా ముగ్గురు మంత్రుల పర్యటన ఉంటే వివేక్ వెంకటస్వామి మాత్రం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించడం అంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే మరో మంత్రి వర్గ విస్తరణలో ప్రేమ్ సాగర్ రావ్ కు అధిష్టానం అవకాశం కల్పిస్తుందా...? మరి రానున్న రోజుల్లో మంత్రిగా వివేక్ ఎప్పుడైనా మంచిర్యాల నియోజకవర్గంలో అడుగు పెడతారా.. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారా..? అంటే మరికొద్ది రోజులు వేచి చూడాలి. ఈ విషయం ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి రాజాసింగ్



**అదిలాబాద్, జూలై 15, ( వెలుతురు)**

బీజేపీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలంగాణ రాజకీయాల్లో ఓ సంచలనం. హిందుత్వ ఎజెండాతో ఆయన చేసే వ్యాఖ్యలు జాతీయ మీడియాలోనూ మారుమోగుతుంటాయి. ఇక అంతర్జాతీయ టెర్రరిస్టుల నుండి కూడా బెదిరింపులు వస్తున్నాయని రాజాసింగ్ పలుమార్లు చెప్పడం ఆయన ఇమేజ్‌కు నిదర్శనం. అలాంటి రాజాసింగ్ రాజకీయ భవిష్యత్తుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఇటీవలే రాజాసింగ్ పార్టీకి చేసిన రాజీనామాను ఆమోదించారు. ఈ క్రమంలో రాజాసింగ్ రాజకీయ అడుగులు ఎటువైపు అన్న చర్చ రాజకీయ వర్గాల్లో నెలకొంది. అయితే రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే ఏదో పార్టీలో చేరకతప్పదు. రాజాసింగ్ గోషామహల్ నియోజకవర్గంలో పట్టున్న నేత. బీజేపీ నుంచి ఏకైక ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భాలు ఉన్నాయి. ఇది పార్టీ గుర్తింపుతో కాకుండా, నియోజకవర్గంలో ఆయనకున్న సొంత బలంగానే చూడాలి. రాజాసింగ్ 2009లో టీడీపీ నుండి జీహెచ్ఎంసీలోని మంగళ్‌హాట్‌లో కార్పొరేటర్‌గా గెలిచారు. 2014 వరకు అదే పదవిలో ఉన్నారు. ఆ తర్వాత ఆయన బీజేపీలో చేరారు. ఇలా పార్టీ ఏది మారినా తన హిందుత్వ సిద్ధాంతాలను మాత్రం వదులుకోలేదు. ఇదే రాజాసింగ్ బలంగా చెప్పవచ్చు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లలో చేరేది లేదని ఇప్పటికే రాజాసింగ్ తేల్చి చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. ఇక బీజేపీలో ఉన్న అంతర్గత గొడవల కారణంగానే బయటకు వచ్చారు. ఇక మిగిలిన చిన్న పార్టీలు వామపక్షాలు, ఎం.ఐ.ఎంలు మాత్రమే. ఈ రెండు పార్టీలు తన హిందుత్వ సిద్ధాంతాలకు ప్రధాన శత్రువులు, కాబట్టి ఆ పార్టీలలో చేరే అవకాశమే లేదు. ఈ క్రమంలో రాజాసింగ్‌కు పార్టీల గుర్తింపు కాకుండా హిందుత్వవాదిగా మంచి గుర్తింపు ఉంది. తన సొంత బలంతో వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా కూడా గెలిచే అవకాశాలు లేకపోలేదు. ఇది రాజాసింగ్‌కు ఉన్న మొదటి ఆప్షన్.ఏ పార్టీలో చేరకుండా సొంత పార్టీ పెట్టడం. అయితే ఇది చాలా కష్టమైన పని. ఒక రాజకీయ పార్టీని పెట్టి దాన్ని నడపడం అనేది చాలా కష్టమైన విషయం. పార్టీ పెట్టాలంటే బలమైన సిద్ధాంతం, రాజకీయ వ్యూహం, రాష్ట్ర రాజకీయాల్లో నాయకత్వ శూన్యత, భారీగా నిధులు సేకరించడం, పటిష్టమైన క్యాడర్‌ను తయారు చేసుకోవడం – ఇవి ప్రస్తుత రాజకీయాల్లో సాధ్యమైన పనులు కావు. హిందుత్వ ఎజెండాతో పార్టీ పెట్టాలనుకున్నా, రాష్ట్రంలో ఇప్పటికే బీజేపీ ఆ స్థానంలో ఉండనే ఉంది. ప్రస్తుతం తెలంగాణలో చిన్న పార్టీలు మనుగడ సాధించే పరిస్థితుల్లో లేవు. ఇది రెండో ఆప్షన్‌గా తీసుకోవాలనుకున్నా రాజాసింగ్ వంటి నేతకు చాలా కష్టమైన లక్ష్యంగా చెప్పుకోవచ్చు.బీజేపీలాగా హిందుత్వ సిద్ధాంతంతో నడుస్తున్న శివసేన వంటి జాతీయ పార్టీలో చేరడం మూడో ఆప్షన్. మహారాష్ట్ర పార్టీ అయినప్పటికీ హిందుత్వ వాదంతో ఉండి, బీజేపీకి దూరంగా ఉన్న పార్టీ కావడం వల్ల రాజాసింగ్ ఈ ఆప్షన్‌ను ఎంచుకునే అవకాశం లేకపోలేదు. తెలంగాణలో ఈ పార్టీ లేనప్పటికీ హిందుత్వ వాదంతో హైదరాబాద్ వంటి నగరంలో శివసేనను బలోపేతం చేసే అవకాశం లేకపోలేదు. మహారాష్ట్రలో కూడా ముంబైలోనే శివసేన పార్టీ బలంగా ఉన్న చరిత్ర ఉంది. ఆ తర్వాత క్రమక్రమంగా మహారాష్ట్ర అంతటా వ్యాపించి బలమైన పార్టీగా శివసేన రూపొందింది. ఈ పార్టీలో చేరడం ద్వారా రాజాసింగ్ తన హిందుత్వ భావజాలాన్ని దేశవ్యాప్తంగా వినిపించే అవకాశం లేకపోలేదు. రాజాసింగ్ వంటి నేతలు వస్తే శివసేన పార్టీ తెలంగాణ అధ్యక్షుడు అయ్యే అవకాశం లేకపోలేదు.అసంతృప్తితో రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేయడం, దాన్ని పార్టీ ఆమోదించడం చకాచకా జరిగిపోయాయి. అయితే గతంలోనూ రాజాసింగ్ పార్టీ లైన్ దాటి చేసిన పరుష వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని బీజేపీ ఆయన్ను సస్పెండ్ చేసింది. గత శాసనసభ ఎన్నికల ముందే తిరిగి పార్టీలోకి తీసుకుని గోషామహల్ టికెట్‌ను బీజేపీ రాజాసింగ్‌కు ఇచ్చింది. ఆ ఎన్నికల్లో రాజాసింగ్ గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. తిరిగి ఇదే కథ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతం కావచ్చు. తిరిగి బీజేపీలోనే ఎన్నికల ముందు చేరి గోషామహల్ నుండి పోటీ చేసే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే గోషామహల్‌లో రాజాసింగ్‌ను మించి బలమైన అభ్యర్థి బీజేపీకి దొరికే అవకాశం లేదనే చెప్పాలి. రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదన్న రాజకీయ నానుడి రాజాసింగ్ విషయంలో జరిగవచ్చు.రాజాసింగ్‌కు ఉన్న ఈ నాలుగు ఆప్షన్లలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను బట్టి ఆయన గోషామహల్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. తన సైద్ధాంతిక బలం, ఎమ్మెల్యేగా తనకున్న ఫాలోయింగ్‌ను మరింత పెంచుకుని గోషామహల్‌లో బలమైన నేతగా ఉండటాన్నే రాజాసింగ్ తన ఆప్షన్‌గా ఎంచుకునే అవకాశం ఉంది. లేదనుకుంటే సైద్ధాంతిక సామీప్యత ఉన్న శివసేన పార్టీలో చేరి గోషామహల్‌లో ఆ పార్టీ గుర్తు మీద పోటీ చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. అంతేకాకుండా బీజేపీకి పోటీగా హిందుత్వ ఎజెండాను తీసుకెళ్లే శివసేనకు తెలంగాణలో రాజాసింగే నాయకత్వం వహించే అవకాశం ఉంటుంది. ఇక మిగిలిన రెండు ఆప్షన్స్‌ను రాజాసింగ్ అమలు చేసే అవకాశాలు చాలా తక్కువ. పార్టీ పెట్టి నడిపించడం అంత తేలిక కాదు. అదే రీతిలో బీజేపీ నుండి విభేదించి మళ్లీ ఆ పార్టీలో చేరే అవకాశాలు తక్కువ. అయితే ఇంతకు ముందు చెప్పినట్లు రాజకీయాల్లో చివరి రెండు ఆప్షన్స్‌ను రాజాసింగ్ తీసుకోరని మాత్రం చెప్పలేం. కానీ ఆ అవకాశాలు ప్రస్తుత పరిస్థితిని బట్టి తక్కువనే చెప్పాలి.

## కొండా సుస్మిత ఎంట్రీపై ఉత్కంఠ

**వరంగల్, జూలై 15, ( వెలుతురు)**

కొండా దంపతుల ఎపిసోడ్‌తో వరంగల్ కాంగ్రెస్ రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయి. సురేఖ, మురళి దంపతుల కుమార్తె కొండా సుష్మితా పటేల్ పొలిటికల్ ఎంట్రీ కూడా చర్చకు దారి తీసింది. గత కొంతకాలంగా రాజకీయాలపై ఆసక్తి చూపుతున్న సుష్మితా ఇటీవల తన సోషల్ మీడియాలో 'పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి' అని పేర్కొనడం చర్చకు దారితీసింది. ఇది వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రకంపనలు సృష్టిస్తోంది. కొండా దంపతుల రాజకీయ వారసురాలిగా సుష్మితను రంగంలోకి దిగుతోందని ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల సమయంలో కూడా ఆమె పేరు వినిపించింది, పరకాల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రచారం కూడా జరిగింది. అయితే చివరి నిమిషంలో ఆ సీటును రేవూరికి కేటాయించడంతో ఆమె వెనక్కి తగ్గింది.వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు చెలరేగుతున్న సమయంలో



కొండా సుష్మితా పటేల్ తన ఇన్‌స్టాగ్రామ్ బయోను 'పరకాల ఆస్పిరెంట్' (పరకాల టికెట్ ఆశిస్తున్నాను) అని అప్‌డేట్ చేయడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మ్మొదలైంది. అనంతరం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే కొండా దంపతులపై కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఇది వరకే వివరణ ఇచ్చిన కొండా మురళీ తాజాగా.. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ లిఖితపూర్వకంగా వివరణ అందజేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ కూతురి రాజకీయ ఎంట్రీపై కొండా దంపతులు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తమ కూతురు ఆలోచనను తాము కాదనలేమని అన్నారు. తనలో ప్రవహించేది తమ రక్తం కాబట్టి.. వారసత్వం కొనసాగుతుందని అన్నారు.తన రాజకీయ భవిష్యత్తును ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించుకునే హక్కు తనకు ఉందని స్పష్టం చేశారు. అయితే, పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో దానికి కట్టుబడి ఉంటామని ఆమె తెలిపారు. మరోవైపు కొండా మురళి మాత్రం కొంత భిన్నంగా స్పందించారు. తన కూతురు ఎక్కడి నుంచి పోటీ చేయడం లేదని చెప్పారు. ఒక్కొక్కరి ఆలోచన ఒక్కోలా ఉంటుందని.. తన కూతురు తొందరపడి అన్నదో.. ఆలోచించి అన్నదో తనకైతే తెలియదని అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం వరంగల్ పాలిటిక్స్‌లో హాట్ టాఫిక్‌గా మారాయి. ఆమె పొలిటికల్ ఎంట్రీపై పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.


## ఇరిగేషన్ శాఖ మాజీ చీఫ్ ఇంజినీర్ ఆస్తులపై ఏసీబీ తనిఖీలు




**హైదరాబాద్ జూలై15( వెలుతురు):**

నీటి పారుదల శాఖ మాజీ చీఫ్ ఇంజినీర్ మురళీధర్ రావు ఇంట్లో ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. బంజారాహిల్స్ లోని మురళీధర్ రావు ఇంట్లో కొనసాగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అదుపులో రిటైర్డు ఈఎన్సీ మురళీధర్ రావు వున్నారు. అయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదు చేసింది ఏసీబీ. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ లలో ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. ఇంజినీర్ ఇన్ చీఫ్ గా పని చేస్తూ భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఆరోపణ. మొత్తం 10 ప్రాంతాలలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ముగిసిన కోయిల ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల జూలై15( వెలుతురు):**

శ్రీవారి ఆలయం శాస్త్రోక్తంగా కోయిల ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిచాం. రేపు శ్రీవారి ఆలయంలో అణివార అస్థానం పర్వదినం సందర్భముగా, ఇవాళ శ్రీవారి ఆలయాన్ని శుద్ధి చేశామని టిటిడి ఈఓ శ్యామల రావు అన్ఆరు. సంవత్సరానికి నాలుగు సార్లు కోయిల్ ఆల్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఆణివార ఆస్థానం అలాగే వైకుంఠ ఏకాదశి ముందు వచ్చే మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించడం అనవాయితి. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్, అదనపు ఈవో అందరూ పాల్గొన్నారు. మూలవిరాట్కు తెల్లని వస్త్రాన్ని కప్పి ఆలయ అంతర్భాగంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించామని అన్నారు.వివిధ పరిమళాలతో కలిపిన మిశ్రమంతో ఆలయ గోడలను శుద్ధి చేయడం జరిగింది . శుద్ధి కార్యక్రమం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అన్నారు.

## అన్యమత ఉద్యోగస్తులకు భానుప్రకాష్ రెడ్డి బంపర్ ఆఫర్

**తిరుమల జూలై15( వెలుతురు):**

అన్యమత ఉద్యోగస్తులను తొలగించి శుద్ధి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. అందరిని తొలగించే ప్రక్రియ టీటీడీ ప్రారంభించిందని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రరెడ్డి అన్నారు. రాజశేఖర్ బాబు ప్రతి ఆదివారం ప్రార్ధనలకు వెళ్తారు.. నిన్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐలయ్య కారుపై ప్రైస్ ది లార్డ్ అని స్టికర్ వేసుకుంటాడు. 22 న జరిగే ధర్మకర్తల మండలి సమావేశంలో సుదీర్ఘంగా చర్చిస్తాం. డిప్యూటీ ఇంజనీర్ ఇంట్లో సోదాలు చేస్తే హిందూ దేవుళ్ళ విగ్రహాలు ఒక్కటి కూడా లేదు. అన్ని ఏసు కు సంభందించిన చిహ్నాలు, సాహిత్యాలు మాత్రమే ఉన్నాయి. సస్పెండ్ చేయడం కాదు. సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని డిమాండ్ పెరుగుతుంది. తిరిగి హిందూ మతం స్వీకరిస్తే, టీటీడీలో విధులు కొనసాగించేలా చర్యలు తీసుకోవచ్చా అనే కోణంలో ఆలోచిస్తామని అయన టీటీడీ అన్యమతస్తులకు ఆఫర్ ఇచ్చారు.

## పాపం..శాన్ రేచల్

**చెన్నై, జూలై15( వెలుతురు):**



సాధారణంగా నల్లగా ఉండేవాళ్లను సినీ ఇండస్ట్రీలో చులకనగా చూస్తారు. వాళ్లను సినిమాల్లోకే తీసుకోరు. ఎన్నో ఏళ్లుగా నల్లగా ఉండే అమ్మాయిలు వర్ణ వివక్షకు గురవుతున్నారు. మోడలింగ్‌లోనూ ఇదే పరిస్థితి ఉంటుంది. ఇటువంటి వివక్షపై ఓ యువతి గళమెత్తింది. నల్లగా ఉండడం మేం చేసినా తప్పా అని ప్రశ్నించింది. మోడలింగ్‌లో అడుగుపెట్టి ఎన్నో అవార్డులు గెలుచుకుంది. ప్రతిభకు రంగు అడ్డు కాదని నిరూపించింది. కానీ ఆ గళమెత్తిన గొంతు మూగబోయింది. ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు తీసుకుంది. ఆమె ఎవరో కాదు.. ప్రముఖ మోడల్ శాన్ రేచల్. పుదుచ్చేరిలోని తన ఇంట్లో ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. ఇటీవలే వివాహం చేసుకున్న ఈ 26 ఏళ్ల మోడల్ బలవన్మరణానికి పాల్పడడం కలకలం రేపుతోంది. ఆమె ఆర్థిక సమస్యల వల్లే మరణించినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.శాన్ రేచల్ పెద్ద మొత్తం ట్యాబెట్లు తీసుకుని ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబసభ్యులు వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఆమెను మొదట ప్రభుత్వాస్పత్రికి తరలించి, తరువాత ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ.. చికిత్స పొందుతూ మరణించింది. ఆర్థిక సమస్యల వల్లే ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మోడలింగ్ ఈవెంట్లకు సంబంధించి తీవ్రంగా నష్టపోయినట్లు గుర్తించారు. ఇటీవలే తన నగలు తాకట్టు పెట్టి కొందరికి డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. తన తండ్రిని ఆర్థికసాయం చేయాలని కోరినప్పటికీ.. తన వద్ద లేవని ఆయన చెప్పారు. ఈ క్రమంలో ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.శాన్ రేచల్ అనారోగ్య సమస్యలతోనూ బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే ఆమె వివాహం చేసుకుంది. సున్నిత స్వభావాన్ని కలిగిన ఆమెకు.. వివాహ బంధంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ఘటన స్థలంలో సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. తన మరణానికి ఎవరు కారణం కాదని అందులో రాసి ఉన్నట్లు సమాచారం. మోడలింగ్‌లో రేచల్ ఎన్నో అవార్డులు సాధించింది. 2022లో మిస్ పుదుచ్చేరి టైటిల్‌ను గెలుచుకుని గుర్తింపు తెచ్చుకుంది. 2019లో మిస్ డార్క్ క్వీన్ తమిళనాడు, 2022లో క్వీన్ ఆఫ్ మద్రాస్ వంటి టైటిళ్లను ఆమె అందుకుంది. మోడలింగ్, సినీ ఇండస్ట్రీలో నల్ల రంగు అమ్మాయిలు ఎదుర్కొంటున్న వివక్షను తన సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ఎత్తి చూపింది. తరుచుగా ఈ అంశాలపై ఆమె మాట్లాడేది. చివరకు రేచల్ ఆత్మహత్యకు పాల్పడటం అందరినీ కలిచివేసింది.

# నదుల అనుసంధానానికి ఆద్యులు కెఎల్ రావు

**- ఆయన మార్గాన్ని అనుసరిస్తున్న చంద్రబాబు**

**- కెఎల్ రావు జయంతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల**

**విజయవాడ, జూలై15( వెలుతురు):**



ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారని.. అయితే 50 ఏళ్ల క్రితమే నదుల అనుసందానికి నాంది పలికింది కేఎల్ రావు అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తు చేసుకున్నారు.కేఎల్ రావు స్ఫూర్తిని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని తెలిపారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, హిరాకుడ్ సహా దేశంలో అత్యంత భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి కేఎల్ రావు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ప్రఖ్యాత ఇంజినీర్ కేఎల్ రావు తెలుగువారు కావడం గర్వకారణమని కొనియాడారు. ప్రఖ్యాత ఇంజినీర్ డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి సందర్భంగా కేఎల్ రావు చిత్రపటానికి మంత్రి నిమ్మల నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కరవుతో వచ్చే దుర్భిక్ష పరిస్థితులు పారద్రోలాలంటే నదుల అనుసందానమే మార్గమని స్పష్టం చేశారు. ఏటా 3 వేల టీఎంసీల వరద నీరు సముద్రంలోకి పోకుండా పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు నిర్మిస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు విధ్వంసానికి గురైందని మండిపడ్డారు. ప్రశ్నార్థకమైన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందని అన్నారు. 2027 డిసెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. పట్టిసీమ కాదు.. వట్టిసీమ అని గతంలో శాసనసభలో జగన్ అవహేళన చేశారని.. చంద్రబాబు కృషి పట్టు-దలతో పట్టిసీమ పూర్తి చేయడంతో కృష్ణాడెల్టా సస్యశ్యామలం అవుతోందని వెల్లడించారు. ఈ ఏడాది కృష్ణా డెల్టాలో వర్షాలు ఆశించినంతగా కురవలేదన్నారు. ఎగువ ప్రాజెక్టులు నిండకపోయినా పట్టిసీమ నీరుతో కృష్ణా డెల్టా కళకళలాడుతోందని చెప్పుకొచ్చారు. విజయవాడలో నీలం రంగులో ప్రవహించే కృష్ణమ్మ .. గోదారమ్మ కలవడంతో ఎరుపురంగు పులుముకుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ సాగునీటి ప్రాజెక్టులపై తీవ్ర నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస నిర్వహణ లేకపోవడంతోనే గతంలో పులిచింతల గేట్లు- కొట్టు-కుపోయాయని వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను నిర్వహణ, మరమ్మతులకు నిధులిచ్చామన్నారు. ప్రజలిచ్చిన అధికారంతో ఒళ్లు దగ్గర పెట్టు-కుని పనిచేస్తున్నామన్నారు. ఈ ఏడాదిలో ఉత్తరాంధ్రకు పోలవరం ద్వారా నీరు తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. హంద్రీనీవా ప్రవాహం 2100 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కుల ప్రవాహం పెంచేలా ఏడాదిలోనే కాలువలు వెడల్పు చేశామన్నారు. స్ఫూర్తి నిచ్చేలా పనిచేయడమే కెఎల్ రావుకు ఇచ్చే ఘనమైన నివాళి అని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## భారత్ జలవ్యూహం..

**శ్రీనగర్, జూలై15( వెలుతురు):**



పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌లోని 9 ఉగ్రస్థావరాలు ధ్వంసమయ్యాయి. 11 ఎయిర్ బేస్‌లపై భారత్ వైమానిక దాడులు చేసింది. దీంతో పాకిస్తాన్‌లోని విమానాలు కూడా ఎగరలేని పరిస్థితి నెలకొంది. ఈ ఆపరేషన్ తర్వాత భారత్ ఏం చేయగలతో నిరూపితమైంది. అయినా పాకిస్తాన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. సింధూ జలాల ఇవ్వకపోతే యుద్ధం చేస్తామని ప్రకటిస్తోంది. అయినా మోదీ పాకిస్తాన్ నీటితో గేమ్స్ మొదలు పెట్టారు.సింధూ జల ఒప్పందం (1960) భారత్-పాకిస్తాన్ మధ్య నీటి వనరుల పంపిణీకి కీలకం. ఈ ఒప్పందం ప్రకారం, బియాస్, రావి, సట్లెజ్ నదులు భారత్‌కు, ఇండస్, చినాబ్, ఝీలం నదులు పాకిస్తాన్‌కు కేటాయించబడ్డాయి. అయితే, 2025 ఏప్రిల్‌లో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ ఈ ఒప్పందాన్ని సస్పెండ్ చేసింది. ఈ నిర్ణయం భారత్‌కు నీటి వనరులపై ఎక్కువ నియంత్రణను ఇచ్చింది, ఫలితంగా పాకిస్తాన్‌లో నీటి కొరత, వరదల వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు మరో నదిపైనా భారత్ పవర్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్‌లో చినాబ్ నదిపై నిర్మితమవుతున్న క్వార్ హైడ్రో ప్రాజెక్టు ఒక రన్-ఆఫ్-ది-రివర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం. ఈ ప్రాజెక్టు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది.క్వార్ ప్రాజెక్టు పనులు ప్రస్తుతం 19% పనులు పూర్తయ్యాయి, రాబోయే రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు కోసం రూ.4,500 కోట్ల అంచనా వ్యయం ఉంది, ఇందులో రూ.3 వేల కోట్లు రుణాల ద్వారా సేకరించబడుతున్నాయి. చినాబ్ నది పాకిస్తాన్‌కు కేటాయించిన నది కావడంతో, క్వార్ ప్రాజెక్టు నీటి ప్రవాహాన్ని నియంత్రించే సామర్థ్యం కలిగి ఉంది. ఇది పాకిస్తాన్ వ్యవసాయానికి, ముఖ్యంగా ఇండస్ నదీ వ్యవస్థపై ఆధారపడే పంటలకు సవాళ్లను సృష్టించవచ్చు.సింధూ జల ఒప్పందం సస్పెన్షన్, క్వార్ వంటి ప్రాజెక్టుల త్వరితగతిన నిర్మాణం భారత్ నీటి వనరులను రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తోందని సూచిస్తున్నాయి. ఇది భారత్‌కు శక్తి భద్రతను పెంచడమే కాక, పాకిస్తాన్‌పై ఒత్తిడిని కూడా పెంచుతుంది. సిందూ ఒప్పందం పునఃసమీక్షకు భారత్ పట్టుపడుతోంది. అది జరిగేలోగా క్వార్ ప్రాజెక్టు పూర్తి చేయాలని భారత్ భావిస్తోంది. అది పూర్తయితే పాకిస్తాన్ చినాబ్ నదికి నీటిని విడుదల చేయడం అనివార్యం అవుతుంది. మొత్తంగా భారత్ నుంచి పాకిస్తాన్‌కు వెళ్లాల్సిన సింధు జలాలు, పాకిస్తాన్ నుంచి భారత్‌లోకి రావాల్సిన చినాబ్ జలాలతో మోదీ గేమ్స్ మొదలు పెట్టారు.

# తాట తీస్తున్న ఈగల్ టీమ్...



**హైదరాబాద్, జూలై15( వెలుతురు):**

వ్యసనం అనేది ఏడూళ్ల ప్రయాణం లాంటిదని వెనకటికి పెద్దలు చెప్పేవారు. అది ఎంత నిజమో మరోసారి తేలింది. భాయ్ బచ్చ ఆగయా అని పోలీసులు మెసేజ్ చేయడమే ఆలస్యం.. 14 మంది దాకా వచ్చారు. వారిలో ఐటీ ఉద్యోగులు ఉన్నారు. విద్యార్థులు ఉన్నారు. ప్రాపర్టీ మేనేజర్లు కూడా ఉన్నారు. వీరందరిలో నాలుగు సంవత్సరాల కొడుకు ఉన్న జంట కూడా వచ్చింది. వీరంతా వచ్చింది వారి కేసుల పరిష్కారానికో.. ఇంకోదానికో కాదు.. సమాజం అత్యంత హేయంగా భావించే ఓ పదార్థం కోసం.. అలా పదార్థం కోసం వచ్చి చిక్కిపోయారు. పోలీసుల చేతిలో అడ్డంగా బుక్కయ్యారు..తెలంగాణ రాష్ట్రంలో మత్తు పదార్థాల కట్టడికి ప్రభుత్వం అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటున్నది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో అక్రమాలు.. ఆక్రమణలు.. అతిక్రమణలు జరగకుండా హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చింది. ఆక్రమణలకు గురైన చెరువులకు జీవం పోస్తోంది. ఇదే క్రమంలో మత్తు పదార్థాలకు బానిసలై తెలంగాణ ప్రజలు ఆగం కావద్దు అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చారు. ఈగల్ అనేది తెలంగాణ పోలీసింగ్లో ఒక ప్రత్యేకమైన విభాగం. ఈ విభాగం మఫ్టీ లో పనిచేస్తుంది. మామూలుగా అయితే హైదరాబాద్ నగరంలో పబ్ లు, క్లబ్ లు, రెస్టారెంట్లపై పోలీసులు తరచూ దాడులు చేస్తుంటారు. మత్తు పదార్థాలు స్వీకరించే వారిపై నిఘా పెడతారు. వారికి పరీక్షలు నిర్వహించి అదుపులోకి తీసుకుంటారు. ఆ తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి డి అడిక్షన్ సెంటర్ కు పంపిస్తారు. మత్తు పదార్థాలు తీసుకున్నారని సమాచారం అందినప్పుడు మాత్రమే పోలీసులు రంగంలోకి దిగుతారు. అయితే రేవంత్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈగల్ అనే వ్యవస్థ ఇందుకు పూర్తి భిన్నమైనది. మత్తు పదార్థాల మూలాలను దెబ్బ కొట్టడానికి ఈ వ్యవస్థను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రభుత్వ ఆశయాల మేరకు ఈ విభాగం పని చేస్తోంది. ముఖ్యంగా మత్తు పదార్థాలను విక్రయించే వారిపై ఉక్కు పాదం మోపుతోంది. వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నది. విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం సేకరించి.. మత్తు పదార్థాల మూలాలను పెకిలించే ప్రయత్నం చేస్తున్నది. అందువల్లే హైదరాబాదులో మత్తు పదార్థాలు ఒక పట్లగా ఇప్పుడు లభ్యం కావడం లేదు. మత్తు పదార్థాల రాకను ప్రభుత్వం తొక్కి పెట్టిన నేపథ్యంలో.. వేరే మార్గాల వైపు అక్రమార్కులు చూస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ ప్రయత్నాలను కూడా తొక్కి పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.హైదరాబాద్ నగరంలో భిన్న వర్గాల ప్రజలు ఉంటారు. భిన్న వ్యాపారాలు కూడా సాగుతుంటాయి. అయితే కొంతమంది తాత్కాలిక ఆనందం కోసం.. విపరీతమైన మత్తు కోసం చట్ట విరుద్ధమైన పదార్థాలను స్వీకరిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఈగల్ అనే వ్యవస్థను తెరపైకి తీసుకురావడం వల్ల వీరికి మత్తు పదార్థాల రాక ఆగిపోయింది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నవారికి పోలీసులు మరోసారి షాక్ ఇచ్చారు. హైదరాబాదులో మత్తు పదార్థాల వినియోగదారులను పక్కా స్కెచ్ తో ఈగల్ సభ్యులు పట్టుకున్నారు. ఇటీవల ఈగల్ సభ్యులు నిర్వహించిన ఓ ఆపరేషన్లో సందీప్ అనే మత్తు పదార్థాల డీలర్ అరెస్ట్ అయ్యాడు. అతని ఫోన్లో ఉన్న 100 మందికి పోలీసులు భాయ్ బచ్చ ఆగయా అనే పేరుతో మెసేజ్ చేశారు. దీంతో రెండు గంటల్లో 14 మంది పోలీసులు చెప్పిన లొకేషన్ కు వచ్చారు. ఇందులో భిన్న వర్గాల ప్రజలు ఉన్నారు. ఓ జంట తమ నాలుగు సంవత్సరాల కుమారుడితో పోలీసులు చెప్పిన లొకేషన్ కు రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. పోలీసులు నిర్వహించిన పరీక్షలలో వారందరూ మత్తు పదార్థాలు తీసుకున్నట్టు తేలింది. దీంతో వారందరినీ డి అడిక్షన్ సెంటర్ కు తరలించారు. ఇటీవల ఈగల్ ప్రత్యేకమైన ఆపరేషన్ చేపట్టింది. ఇందులో సందీప్ అనే డీలర్ దొరికిపోయాడు. అతన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించడం మొదలుపెట్టారు. తద్వారా అతడు చెప్పిన వివరాల ఆధారంగా మత్తు పదార్థాలు విక్రయించే వ్యక్తులపైన ఉక్కు పాదం మోపుతున్నారు. అంతేకాదు మత్తు పదార్థాలు కొనుగోలు చేసే వారిపై కూడా కఠిన వైఖరి అవలంబిస్తున్నారు. దీంతో ఈగల్ అంటే హడల్ ఏర్పడింది. ముఖ్యమంత్రి రేవంత్ తీసుకువచ్చిన ఈ వ్యవస్థ పట్ల ప్రజలకు సదాభిప్రాయం కలుగుతోంది.



https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ పౌరాణిక చిత్రం

## ఆసక్తికర విషయాలు వెల్లడించిన నాగవంశీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినీ కెరీర్‌లో దూసుకుపోతున్నాడు. గతేడాది దేవర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తారక్ మరికొన్ని రోజుల్లో వార్ 2 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ మార్కెట్‌లోనూ తన సత్తా చాటనున్నాడు. హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఆగష్టు 15న విడుదల కానుండగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇదే కాకుండా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్-టైనర్ ఒకటి చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుడగా.. దీనికోసం ఎన్టీఆర్ బరువు కూడా చాలా తగ్గాడు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ ఒక సినిమా చేయబోతున్నట్లు- వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. మైథాలాజికల్ మూవీగా రానున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించబోతున్నాడు. సుబ్రహ్మణ్య స్వామి కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ విషయాల గురించి పంచుకున్నాడు నాగవంశీ. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా చేస్తున్నారు. అందుకే ఈ సినిమాను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నాం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో ఈ సినిమా లాంఛింగ్‌తో పాటు శరవేగంగా షూటింగ్ ఉంటుంది. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ఈ సినిమా ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాతే ఎన్టీఆర్ ప్రాజెక్ట్ మొదలవుతుందని తెలిపాడు. త్రివిక్రమ్- ఎన్టీఆర్ సినిమా ప్రకటించడానికి భారీ స్థాయిలో ప్లాన్ చేశాం. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా తీస్తున్నారు. సీనియర్ ఎన్టీఆర్‌ను రాముడిగా, కృష్ణుడిగా చూశాం. ఇప్పుడు తారక్‌ను నేను అలా చూపించనున్నాను.



'రామాయణ'ను ప్రకటించిన తర్వాత దేశమంతా దాని గురించి మాట్లాడుకుంది. దానికంటే భారీగా మా సినిమాను ప్రకటించాలని కొన్ని రోజులు ఆపాం. ఇప్పుడు ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో దీన్ని ప్రారంభించాలని అనుకుంటున్నాం. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాత దీని పనులు మొదలవుతాయని నాగవంశీ చెప్పారు. ఇక విజయ్ దేవరకొండను ప్రేక్షకులు ఎందుకు టార్గెట్ చేస్తారో కూడా తెలియదని నాగవంశీ అన్నారు. ఆయన ప్రస్తుతం తన సినిమాలు ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేకపోతున్నాయని బాధ పడుతున్నట్లు- చెప్పారు. ఆయన ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు.

# చిత్ర పరిశ్రమపై సెటైరికల్ మూవీ ఫంకీ

విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఫంకీ' సినిమా గురించి కీలక విషయాలను వెల్లడించారు నిర్మాత నాగవంశీ. ఈ సినిమా చిత్ర పరిశ్రమపై సెటైరికల్‌గా తెరకెక్కుతుందని ఇందులో విశ్వక్ దర్శకుడి పాత్రలో కనిపించబోతున్నారని విశ్వక్ తెలిపాడు. జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి కామెడీ సినిమాలను తెరకెక్కించిన కేవీ అనుదీప్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాలో తమిళ నటి కాయదు లోహర్ కథానాయికగా నటిస్తుండగా.. ప్రస్తుతం ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నామని నాగవంశీ తెలిపాడు. ఫంకీలో ఇప్పటివరకు వచ్చిన అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని నాగవంశీ అన్నారు. ఈ సినిమా విశ్వక్ సేన్ కెరీర్‌కు, అలాగే దర్శకుడు కేవీ అనుదీప్‌కు చాలా ముఖ్యమైన చిత్రంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.










# జానకి వర్సెస్ కేరళ పేరు మార్పు

మలయాళంలో అనుపమ పరమేశ్వరన్, సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన కోర్ట్‌రూమ్ డ్రామా చిత్రం జానకి వర్సెస్ కేరళ టైటిల్ చుట్టూ నెలకొన్న వివాదం చివరకు ముగిసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సూచనలతో మేకర్స్ - టైటిల్ మార్చేందుకు అంగీకరించారు. 'జానకి వర్సెస్ కేరళ' అనే టైటిల్ రాష్ట్రాన్ని లక్ష్యం చేస్తుందని కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టైటిల్ మార్పును సూచించగా, దాన్ని నిర్మాతలు ఆమోదించారు. దీంతో సినిమా కొత్త టైటిల్‌గా 'జానకి వి స్టేట్ ఆఫ్ కేరళ' ను ఫిక్స్ చేశారు. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలైంది. ఇందులో కథానాయిక జానకి విద్యాదరన్ (అనుపమ పరమేశ్వరన్) పై జరిగే లైంగిక దాడి, ఆ తర్వాత ఆమె న్యాయానికి కోసం చేసే పోరాటం ప్రధాన ఇతివృత్తంగా కనిపిస్తుంది. ఇది సమాజంలో మహిళల ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేస్తూ, చట్ట వ్యవస్థపైనా ఓ బలమైన సందేశం ఇస్తుందని అర్థమవుతోంది. ఈ చిత్రంలో దివ్య పిళ్ళై, శృతి రామచంద్రన్, అస్కర్ అలీ, మాధవ్ సురేష్ గోపి, బైజు సంతోష్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. కాస్మోస్ ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై జె. ఫణీంద్ర కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. త్వరలో సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు.

# రామాయణ బడ్జెట్ నాలువేల కోట్లు

## సంచలన వివరాలు వెల్లడించిన నిర్మాత

బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారీ రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. తాజాగా దీని బడ్జెట్‌ను నిర్మాత నమిత్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఏకంగా రూ.4000 కోట్లతో దీన్ని నిర్మించనున్నట్లు- చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇప్పటివరకూ ఇంత భారీ బడ్జెట్‌తో భారతీయ సినిమాలు తెరకెక్కలేదన్న నమిత్ 'రామాయణ' చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉందన్నారు. మేం ఈ సినిమా కోసం నిధులు సమకూర్చుకుంటున్నాం. ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోవాలని అనుకోవడం లేదు. ఏడు సంవత్సరాల క్రితమే మేం దీని పనులు ప్రారంభించాం. కొవిడ్ తర్వాత దీన్ని ప్రారంభించినప్పుడు ప్రజలు నన్ను పిచ్చివాడిని అనుకున్నారు. ఏ భారతీయ సినిమా కూడా 'రామాయణ' దరిదాపుల్లోకి రాలేదు. రెండు భాగాలు రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నాం. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత తెలిపారు. భారతీయ సినిమాపై ప్రపంచం చిన్నచూపు చూసినప్పుడు తాను నిరాశకు గురవుతానన్నారు నమిత్ మల్హోత్రా. 'రామాయణ' ప్రాజెక్ట్‌తో ప్రపంచమంతా భారత్ వైపు చూస్తుందన్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా బడ్జెట్‌పై ఎన్నో ఊహాగానాలు వచ్చాయి. రూ.835 కోట్లతో రానుందని టాక్ వినిపించింది. తర్వాత రూ.1600 కోట్లని.. మొదటిభాగం రూ.900 కోట్లతో రానుందని.. రెండోది రూ.700 కోట్లని కథనాలు వెలువడ్డాయి. ఇప్పుడు వాటన్నిటికీ చెక్ పెడుతూ నిర్మాతే అధికారికంగా దీని బడ్జెట్‌ను రివీల్ చేయడం వైరల్‌గా మారింది. ఇక ఇందులో ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్న విషయం తెలిసిందే.







# హరిహరవీరమల్లు పార్-2 మరింత పవర్‌ఫుల్

## ప్రమోషన్లలో పాల్గొంటున్న నిధి అగర్వాల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా రూపొందిన చారిత్రక నేపథ్యం ఉన్న చిత్రం 'హరి హర వీరమల్లు'జులై 24న గ్రాండ్ రిలీజ్ కానుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో పవన్ అంత యాక్టివ్‌గా పాల్గొనడం లేదు. దర్శకుడు క్రిష్ మిడ్‌స్టేజ్‌లో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్న నేపథ్యంలో ఆయన కూడా ప్రమోషన్ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. జ్యోతికృష్ణ ప్రస్తుతం ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ తెలుగు ప్రేక్షకుల్లో ఆయనకు గుర్తింపు తక్కువగా ఉండడంతో పెద్దగా బజ్ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో మొత్తం ప్రమోషన్ బరువు బాధ్యతలు నిధి అగర్వాల్ భుజాలపై పడింది. పంచమి పాత్రలో మెప్పిస్తున్న నిధి, గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ సినిమాపై భారీ నమ్మకంతో ఎదురుచూస్తోంది. ఈ సినిమాతో ఆమె రేంజ్ మారుతుందని ఫ్యాన్స్ కూడా భావిస్తున్నారు. ఇక సినిమాకి సంబంధించిన ప్రతి ప్రమోషన్ కార్యక్రమంలో నిధి యాక్టివ్‌గా పాల్గొంటుంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి అగర్వాల్, 'హరి హర వీరమల్లు'తో పాటు- పార్ట్ 2 గురించి కూడా కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించింది. మొదట సినిమాను ఒకే పార్ట్‌గా రూపొందించాలనుకున్నప్పటికీ, కథ విస్తృతంగా ఉండటంతో రెండు భాగాలుగా చేయాలని నిర్ణయించారని తెలిపింది. ఇప్పటికే పార్ట్ 2కి సంబంధించిన 20 నిమిషాల సీన్స్ షూట్ పూర్తయ్యాయని చెప్పి అభిమానులని ఆనందింపజేసింది. నిధి చెప్పిన ప్రకారం, వీరమల్లు పార్ట్ 2లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించనుంది. అలాగే, రెండో భాగం మరింత పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలియజేసింది. అయితే షూటింగ్ మిగతా భాగం ఎప్పుడవుతుందనేది మాత్రం ఇంకా స్పష్టత లేదు. పవన్ రాజకీయాల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో పార్ట్ 1 హిట్ అయితేనే పార్ట్ 2పై క్లారిటీ- వచ్చే అవకాశం ఉంది.ఏఎం రత్నం నిర్మాణంలో, క్రిష్ మరియు జ్యోతికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.



# కుబేరనుంచి శంకరా సాంగ్ విడుదల

జూన్‌లో బాక్సాఫీసు ముందుకొచ్చి, ప్రేక్షకాదరణ పొందిన సినిమాల్లో 'కుబేర' ఒకటి. నాగార్జున , ధనుష్ , రష్మిక ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా ఈ నెల 18 నుంచి ఓటీటీ- 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో.. చిత్ర బృందం ఆడియన్స్‌కు సర్‌ప్రైజ్‌లు ఇస్తోంది. ఈ సినిమాలోని సాంగ్స్ ఫుల్ వీడియోలను రిలీజ్ చేస్తోంది. 'నాది నాది నాదే ఈ లోకమంతా' వీడియో సోమవారం విడుదల కాగా.. 'శంకరా' వీడియో సాంగ్ మంగళవారం విడుదలైంది.



## మాకొద్దీ తెల్లదొరతనమంటూ..నినదించిన కవి

**- జాతీయకవి గరిమెల్ల సత్యనారాయణ**



**శ్రీకాకుళం,జూలై15( వెలుతురు):**

మాకొద్దీ తెల్లదొరమంటూ..' గేయం రాసి పాడి నాటి ఉద్యమకారుల్లో స్ఫూర్తి రగిలించిన మహోన్నత వ్యక్తి గరిమెల్ల సత్యనారాయణ.. జాతీయ గేయకవిగా ప్రసిద్ధి పొంది తన గీతాల తూటాలతో బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించడమే కాకుండా వారి ఆగ్రహానికి గురై జైలు జీవితాన్ని అనుభవించిన వ్యక్తి గరిమెల్ల.. గరిమెల్ల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలూకా గోనెపాడు గ్రామంలో 1893 జూలై 14న జన్మించారు. దేశభక్తిపై గరిమెల్ల రాసిన కవితలు అప్పటి కలెక్టర్ బ్రేకన్ ఆగ్రహానికి గురై జైలుశిక్ష అనుభవించిన వారిలో మొదటి వారు.. జాతీయోద్యమంలో శ్రీకాకుళం జిల్లా కీర్తిని ఇనుమడింపజేసిన జాతీయ గేయకవి, గరిమెల్ల సత్య నారాయణ స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారం.. 1920 డిసెంబర్‌లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహా సభలో సహాయ నిరాకరణ తీర్మానంతో స్ఫూర్తి పొంది ఆ వీరావేశంతో ఉద్యమంలోకి గరిమెల్ల ప్రవేశించారు. 'మా కొద్దీ తెల్లదొర తనమూ.. దేవ' రాసిన గీతానికి జైలుశిక్ష అనుభవించారు. ఆ తరువాత బయటకు వచ్చిన ఆయన ప్రజల్లోకి వెళ్లి బ్రిటిష్ వారికి గడగడలాడించే అనేక గేయాలు రాసి పాడి గంభీరంగా పాడి స్ఫూర్తి రగిలించారు. దీనిని గమనించిన నాటి బ్రిటీష్ అధికారులు ఆయనకు కాకినాడ మేజి స్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ రెండేళ్ల కారాగార శిక్ష విధించారు. ఆయన జైలులో ఉండ గానే 1923లో తండ్రి వెంకటనరసింహం మృతి చెందారు. క్షమాపణ చెబితే విడిచిపెడతామని అధికారులు పేర్కొన్నా దానిని ధిక్కరించి ఆయన శిక్షను పొందారు. కొద్ది రోజుల్లోనే భార్య మరణించారు. అప్పుల పాలై తన ఆస్తులను కూడా విక్ర యించుకోవాల్సి వచ్చింది. ఎన్నో రచనలు చేయడమే కాకుండా ఆల్‌ఇండియా రేడియో ప్రసా రానికి రచనలు చేశారు. చివరిదశలో ఆరోగ్యం క్షీణించి దుర్భర జీవితాన్ని అనుభవించి మద్రాసు వీధుల్లో భిక్షాటన చేసుకుంటూ గడిపాడు..స్వాతంత్ర్యానంతరం దేశంలో ప్రబలిన అవినీతికి విసిగి వేసారిన గరిమెల్ల మిత్రుల్లో కొందరు ఆయనను 'మాకొద్దీ నల్లదొరతనము..' అంటూ కొత్త పాట రాయాల్సిందిగా కోరారు. అయితే, నరనరానా దేశభక్తిని జీర్ణించుకున్న ఆయన అందుకు అంగీకరించలేదు. 1952 డిసెంబరు 18న మృతి చెందారు. స్వాతంత్ర్య సమరంలో చేసిన సేవలకు గుర్తుగా 1993లో స్వగ్రామం ప్రియాగ్రహారంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## చేపల వేటలో శిక్షణ

**- దరఖాస్తులకు ఆహ్వానం**

**విజయవాడ,జూలై15( వెలుతురు):**

బాదంపూడిలో గల దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో చేపల వేటలో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పొందే అభ్యర్థులు తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ విద్యార్హతలు అనుభవము మొదలగు వివరాలు తెలుపుతూ ధరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలి. దీనిని మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా వారికి చేరే విధంగా పంపవలసిందిగా జిల్లా మత్స్య శాఖ అధికారి బి. నరసయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?శిక్షణ పొందుటకు ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని, మత్స్యకారులు, యువకులు, జాలరులు, సహకార సంఘముల సభ్యులు చేపల పెంపకం నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు అర్హులు. ఉపకార వేతనము లేకుండా 20 సీట్లు కలవు, ఇంటర్వ్యూలు 29 న ఉదయం 11.00 గంటలకు మత్స్య శాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో నిర్వహించబడును. ఇంటర్వ్యూలో ఎంపికైన వారి పేర్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటల తర్వాత కార్యాలయము నోటీసు బోర్డులో ఉంచుతారు. మూడు మాసముల శిక్షణా కాలము ఆగస్ట్ 1నుండి అక్టోబర్ 31 వరకు ఉంటుంది. శిక్షణా కాలములో మత్స్య క్షేత్రములు మరియు రిజర్వాయర్లల్లో చేపలు పెంపకము గురించి బోధన మరియు ప్రాక్టికల్ తో కూడిన కోర్సు భోదించబడును. శిక్షణాంతరము పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు- అందించబడును. 5 వ తరగతి ఆ పైన చదువుకున్న వారికి ప్రాదాన్యత, తెలుగులో చదడం, రాయడం తెలిసిన వారికి కూడా అవకాశము ఇవ్వబడుతుంది. 18-30 సంవత్సరములు మధ్య వయస్సు గల వారు అర్హులు, వారి అర్హతలు ఎంపిక కమిటీ- ప్రత్యేక పరిగణనలో వయస్సు పరిమితిని సడలించవచ్చును. సహాయ పరిశీలకులు మత్స్యశాఖ హోదాకు తగ్గకుండా మత్స్యశాఖ అధికార్ల నుండి పొందిన అనుభవం గల సర్టిఫికెట్లు- దరఖాస్తుతో జతపరిచి పంపవలయును. అభ్యర్థి బయోడేటాలు స్వదస్తూరి లేదా - టైప్ చేసిన దరఖాస్తులు గానీ 25వ తేదీ లోగా కార్యాలయానికి పంపాలి..

## ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు అడుగేయాలి

**- నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలి**

**కడప,జూలై15( వెలుతురు):**

స్థానిక వనరులతో పరిశ్రమలు స్థాపిస్తే తప్ప దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు విషయంలో మరోమారు ఆలోచన చేయాల్సిఉంది. అలాగే స్థానికంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలించకుండా అడ్డుకోవాలి. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం చేయాల్సిన అవసరం ఉంది. ఇంకా కాలయాపన చేయడం వల్ల ఎందరో యువత ఆశలను దెబ్బతీశారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థగతంలోనే నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. సామాన్య ప్రజలనేగాక న్యాయ వ్యవస్థనూ మోడీ సర్కారు పక్కదారి పట్టించందనే అనుకోవాలి. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసిస్తున్నారు. కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదని స్థానిక లెఫ్ట్ నేతలు వాదిస్తున్నారు.

# బిసి రిజర్వేషన్లతో దిక్కుతోచని బిఆర్ఎస్

**- స్థానిక ఎన్నికల్లో వారికి భంగపాటు తప్పదు**

**- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ షబ్బీర్ అలీ**

**కామారెడ్డి,జూలై15( వెలుతురు):**



బిసి రిజర్వేషన్లు, రైతులకు రుణమాఫీ, రైతుభరోసాతో బిఆర్ఎస్‌కు దిక్కుతోచడం లేదని అందుకే కావాలనే ఇతర అంశాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని మాజీమంత్రి, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ మండిపడ్డారు. బిసిలపై మాట్లాడే హక్కు బిఆర్ఎస్‌కు లేదన్నారు. కవిత చేస్తున్న డ్రామాలు ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. ఇకపోతే ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని అన్నారు. గతంలో ప్రభుత్వ పథకాల పేరుతో 9ఏళ్లల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భారీగా సంపాదించారని షబ్బీర్ ఆరోపించారు. ఉద్యోగాల భర్తీ, కరెంట్, జీతాలు తదితర విషయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ చేస్తోందని అన్నారు,. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. మిషన్ భగీరథ పెద్ద ఫ్రాడ్ అని తేలిందని అన్నారు. ధరణి ఒక దుర్మార్గమైన సాఫ్ట్‌వేర్ అని కూడా తేలిపోయిందని మండిపడ్డారు. ఏ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదన్నారు. పైపులు, ట్యాంకులు ఉన్నాయి గానీ నీళ్ళు రావడం లేదన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని స్పష్టం చేశారు. కరెంట్ కోసం బీఆర్ఎస్ చేసింది ఏంటి అని ప్రశ్నించారు. అప్పులుచేసి మింగారని అన్నారు. ఇవన్నీ రేపటి స్థానిక ఎన్నికల్లో చెప్పి ప్రజలతోనే నిలదీస్తామని అన్నారు. భద్రాద్రి, యాదాద్రి ప్లాంట్ల పేరుతో నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. అయినా బీఆర్ఎస్ నేతలకు అవగాహన రావడం లేదని విమర్శించారు. ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్ చేసింది ఏంటని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్, హరీష్ పని అయిపోయిందన్నారు. ఎత్తిపోయిన బీఆర్ఎస్ గురించి ఏం మాట్లాడుతాం అంటూ వ్యాఖ్యలు చేశారు. లక్షల కోట్ల రూపాయలు దండుకోవడం తప్ప కేసీఆర్ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని కుటుంబం ఉండకూడదు అనేది కాంగ్రెస్ పాలసీ అని అన్నారు. అందుకే ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అందరికీ ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర ఆస్థి. గనులన్ని సింగరేణికి ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ అండతో ప్రైవేట్ సంస్థలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. ధరణి వల్ల లక్షల మంది తమ భూములపై హక్కులు కోల్పోయారన్నారు. ధరణి వల్ల ప్రజలకు చాలా నష్టం కలిగిందని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ద్వారా ప్రజల సంపద ప్రజలకు పంచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజల అవసరాలే తమ అజెండా అన్నారు. గతంలో సంపద, వనరులు, స్వేచ్ఛ పాలకులకే పరిమితమయ్యాయని అన్నారు. తాము ఏం చేశామో ప్రజలకు తెలుసన్నారు. తొమ్మిది ఏండ్లలో ఏదో అద్భుతం జరిగినట్టు కేటీఆర్ భ్రమ కల్పిస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ యువత కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. ధరణితో తమ భూములు తమకు కాకుండా చేసారని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని చెప్పుకొచ్చారు. తెలంగాణలో స్వేచ్ఛనే లేకుండ పోయిందన్నారు. భయం భయంగా బతకాల్సిన పరిస్థితి తెలంగాణలో ఉండేదన్నారు. ఇచ్చిన హామీల అమలుకు సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇవే స్థానిక ఎన్నికల్లో మరోమారు బిఆర్ఎస్, బిజెపిలను దెబ్బకొట్టేలా చేస్తామని అన్నారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ

**- పలు సూచనలు చేస్తూ టిడిపి వినతిపత్రం**

**- ఢిల్లీలో ఇసిని కలిసిన పార్టీ నేతలు**

**న్యూఢిల్లీ,జూలై15( వెలుతురు):**




సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు - జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరుగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో దేశ వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించనున్న నేపథ్యంలో సీఈసీకి తెలుగుదేశం పార్టీ 7 సూచనలు చేసింది. ఢిల్లీలో సీఈసీని కలిసిన తెదేపా నేతల బృందం ఈమేరకు పార్టీ తరఫున వినతిపత్రం అందించింది. ఎస్ఐఆర్‌ను ఏపీలో అమలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధ్రువపత్రాల విషయంతో పాటు- ఓట్ల తొలగింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలపై సందేహాలను లేవనెత్తింది. ఎస్ఐఆర్ వల్ల ఎలాంటి నష్టం వాటిల్లదని, ఎవరి ఓట్లు- తొలగించబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెదేపా నేతలు తెలిపారు. తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, లావు శ్రీకృష్ణదేవరాయలు, కూన రవికుమార్ తదితరులు సీఈసీని కలిసిన వారిలో ఉన్నారు. ఓటర్ల జాబితా ధ్రువీకరణను బలోపేతం చేయాలని,కాగ్ ఆధ్వర్యంలో ఏడాదికోసారి థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించాలి. ఓటర్ల జాబితా రూపొందించడంలో ఏఐ సాయం తీసుకోవాలని టిడిపి సూచించింది. ఆధార్ సహాయంతో నకిలీ ఎపిక్ నంబర్లను గుర్తించాలని,. ఇంక్ ఆధారిత ధ్రువీకరణ స్థానంలో బయోమెట్రిక్ వెరిఫికేషన్ ప్రక్రియను అమలు చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను భాగస్వాములను చేయాలి. డ్రాఫ్ట్ రోల్స్‌ను ముందస్తుగా బీఎల్ఏలతో పంచుకోవడాన్ని తప్పనిసరి చేయాలని కోరింది. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించి జిల్లాల వారీ డేటాను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచాలి.. దీనివల్ల పారదర్శకతతో పాటు- ప్రజలు సులభంగా చెక్ చేసుకోవచ్చని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్నికల సిబ్బందిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం, జరిమానాలు విధించడం చేయాలి. స్థానిక పరిస్థితుల ప్రభావం ఎన్నికలపై పడకుండా బీఎల్‌వోలు, ఈఆర్వోలను తరచూ మారుస్తుండాలని అన్నారు. వలసదారులు, గిరిజన తెగలకు చెందిన వారు, నిరాశ్రయులైన వారి పేర్లను తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలి. దీనికోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని టిడిపి తెలిపింది. ఓటర్ల జాబితాపై సంప్రదింపులు, పర్యవేక్షణకు ప్రతి నెలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లా, నియోజకవర్గ ఎన్నికల అధికారులు సమావేశాలు నిర్వహించాలనికూడా నేతలు సూచించారు.

## అసెంబ్లీ ఆవరణలో ఆషాడబోనాలు

**బంగారు మైసమ్మకు పూజలు చేసిన స్పీకర్**

**హైదరాబాద్,జూలై15( వెలుతురు):**



శాసనసభ ఆవరణలోని బంగారు మైసమ్మ దేవాలయంలో ఆషాఢ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఆషాఢ మాసం బోనాలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## భిన్నత్వంలో ఏకత్వమే మన విధానం

**- జాతీయ సమగ్రత, భాషా సామరస్యం ముఖ్యం**

**- పవన్ హిందీ భాషా వ్యాఖ్యలపై జనసేన వివరణ**

**అమరావతి,జూలై15( వెలుతురు):**




భిన్నత్వంలో ఏకత్వం, జాతీయ సమగ్రత, భాషా సామరస్యంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన విధానమని జనసేన స్పష్టం చేసింది..హైదరాబాద్‌లో నిర్వహించిన రాజ్యభాష విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.. అయితే, దీనిపై జనసేన పార్టీ స్పందించింది.. మాతృభాషకు ప్రథమ ప్రాధాన్యత.. సమాజంలో మన గుర్తింపుకు మూలం మాతృభాషే అని స్పష్టం చేసింది జనసేన. బాల్యంలో విద్యాభ్యాసానికి, మన సంస్కృతులను కాపాడుకోవడానికి మాతృభాష తప్పనిసరిగా ఉండాలన్నది పవన్ అభిప్రాయమని తెలిపింది. బహుభాషా ప్రావీణ్యం జీవితంలో ఎదిగేందుకు ఒక సాధనం అని పేర్కొన్నారు.. అది జ్ఞానాన్ని అందించడమే కాకుండా, భిన్న సంస్కృతుల ప్రజలతో మమేకం అయ్యేందుకు, అవకాశాలను మెరుగుపరచేందుకు తోడ్పడుతుందని పేర్కొంది. అన్ని భాషలను గౌరవించాలి.. ఏ భాషను బలవంతంగా రుద్దవద్దని పవన్ కల్యాణ్ అన్నారని జనసేన స్పష్టం చేసింది. ప్రతీ భాషకు సముచిత గౌరవం ఇవ్వటం కనీస బాధ్యత. భాషను గౌరవిస్తూ, అది ప్రజలను కలిపే వారధిగా పనిచేస్తుందని పార్టీ స్పష్టం చేసింది. భాషను బలవంతంగా రుద్దితే అది ప్రజలను విడదీస్తుందన్న అభిప్రాయాన్ని వెల్లడించింది. హిందీని బలవంతంగా రుద్దడం లేదు.. కానీ, హిందీ వల్ల ప్రయోజనాలు అనేకం అని తెలిపింది. హిందీ భాషను ఖచ్చితంగా నేర్చుకోవాలనే విధానానికి పవన్ కల్యాణ్ ఎప్పుడూ వ్యతిరేకమే. అయితే, ఉద్యోగ అవకాశాల కోసం, విభిన్న ప్రాంతాల ప్రజలతో మమేకం అయ్యేందుకు హిందీని నేర్చుకోవడం వల్ల ఫలితాలే తప్ప నష్టం ఏమీ లేదని పార్టీ పేర్కొంది. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ అస్తిత్వం. భాషా వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం ద్వారా భారతదేశం మరింత సమగ్రాభివృద్ధిని సాధించగలదని, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడగలదని పవన్ కల్యాణ్ అభిప్రాయం అని జనసేన తెలిపింది..

## వైకాపా ఎంపి మిథున్ రెడ్డికి షాక్

**- ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ**



**అమరావతి,జూలై15( వెలుతురు):**

మద్యం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో మిథున్‌రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్నారు. రాష్ట్రంలో మద్యం ఆర్డర్లు, సరఫరా వ్యవస్థ గతంలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని, వైకాపా ప్రభుత్వ హయాంలో దానిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంలో ఆ పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని సీఐడీ తెలిపింది. తనను పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు ముందస్తు బెయిల్ కోసం మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆ పిటిషన్ పై కీలక నిర్ణయం తీసుకున్న ధర్మాసనం.. మిథున్ రెడ్డి బెయిల్ పిటీషన్ ను డిస్మిస్ చేసింది. మద్యం కుంభకోణం విచారణ కీలక దశలో ఉన్నందున ఇప్పుడు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. దీంతో త్వరలో ఈ కేసులో మిథున్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com